నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 15 | అక్టోబర్ | 2025 | పేజీలు : 22




# విద్య, వైద్యం, సంక్షేమం అభివృద్ధి పై దృష్టి




మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న తెలంగాణ ప్రజా ప్రభుత్వం

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేదింటి ఆడపడుచుల పాలిట వరం

రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 14 మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, సంక్షేమం, అభివృద్ధి పై దృష్టి సారించినట్లు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. మంగళవారం వరంగల్ పట్టణంలోని మిగతా 2లో..

## ములుగు హస్తగతం పోరులో గెలిచేదెవరు..?



డీసీసీ పీఠంపై ఉత్కంఠ

మంత్రి సన్నిహితుల మధ్య అంతర్గత పోరు

అనుచరుల మధ్య విజయం ఎవరిదో..?

ఎవరికి వారు విసురుతున్న పాచికలు

ములుగు టౌన్, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ పార్టీ జిల్లా బాస్ పోరు అంతర్గత పోరుగా మారుతోందా..? అనుచరులలో కీలకంగా మారనుందెవరు.? రిజర్వేషన్ల కొట్లాటలో ప్రజాప్రతినిధుల పోస్టుల్లో తలపడనున్న వారిలో నిరాశకు గురైన వారికి దక్కనుందా లేక సామాజిక వర్గాలకు అనుగుణంగా ప్రాతినిధ్యం దక్కని వారికి అందనుందా..? పాత తరం.. కొత్త తరం మధ్య పోరుగా మారనుందా..? కాంగ్రెస్ పార్టీలో ఏళ్ల తరబడి రాజకీయాల్లో స్థిరంగా ఉంటూ నమ్ముకున్న నాయకుల కోసం పాటుపడే వారికి చివరకు విజయం మిగతా 2లో..

## చేనేత కార్మికుల ఆకలి కేక

రెండు నెలల పదిహేను రోజులుగా అందని వేతనాలు

సంఘ భవనం ముందు ధర్నాకు దిగిన కార్మికులు



7 లో

## చేనేత వస్త్రాలను ధరిస్తూ పరిశ్రమను ప్రోత్సహించాలి

ప్రధాన న్యాయమూర్తులు నిర్మల గీతాంబ, పట్టాభి రామారావు

కోర్టు ప్రాంగణంలో 4 రోజులు ఎగ్జిబిషన్ కం సేల్స్ కౌంటర్



2 లో

## అకాల వర్షంతో ఆగమాగం రైతన్నలకు తీవ్ర నష్టం


రైతు కష్టం నీటి పాలు

చేతికొచ్చిన పంట నష్టపోవడంతో ఆందోళనలో రైతన్నలు



7 లో

## వరంగల్ నిట్ లో టెక్నోజియన్ ఆవిష్కరణకు నాంది




6 లో

## నేడు కాజీపేటకు రానున్న సీఎం రేవంత్ రెడ్డి

ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన సీపీ

5 లో



# విద్య, వైద్యం, సంక్షేమం, అభివృద్ధి పై దృష్టి



మొదటి పేజీ తరువాయి..

శివనగర్ సాయి కన్వెన్షన్ హాల్ లో వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధి లోని వరంగల్ , ఖిలావరంగల్ మండలాలకు చెందిన 530 మంది లబ్ధిదారులకు 5 కోట్ల 30 లక్షల 61 వేల 480 రూపాయల కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ చెక్కులను, 103 మందికి 35 లక్షల 37 వేల 700 రూపాయల చీఫ్ మినిస్టర్ రిలీఫ్ చెక్కులు, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ధ్రువ పత్రాలను సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఆడపిల్ల పెళ్లిలకు మేమున్నామని భరోసా ఇస్తూ ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.అందరికీ సమాన న్యాయం చేయడం, నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ముందుకు పోతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, సంక్షేమం అభివృద్ధిపై దృష్టి సారించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు . ప్రతి ఇంటికి ఇల్లాలే వెలుగని, మహిళ లక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ. 10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ పెంపు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందుతున్నాయన్నారు. ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఉగాది నుండి సన్న బియ్యం పథకాన్ని దేశంలో ఎక్కడా లేనివిధంగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు అందజేస్తున్నామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని చెప్పారు. అర్హులు అధైర్య పడాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. రైతుల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఉచిత విద్యుత్, సాగునీరు, పెట్టుబడి సహాయం, మద్దతు ధర వంటి వాటిని ప్రవేశపెట్టి రైతులకు ఇబ్బంది లేకుండా ప్రజా ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందనితెలిపారు.వరంగల్ తూర్పు నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్ళుతున్నట్లు తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఇప్పటికే 4వేల పైగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి నియోజకవర్గంకు ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం ప్రభుత్వం 200 కోట్లను నిధులు కేటాయించిందని, త్వరలోనే వరంగల్ తూర్పు లో భూమి పూజ చేస్తామన్నారు.త్వరలోనే సమీకృత వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంను ప్రారంభోత్సవం చేస్తామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సోమిశెట్టి ప్రవీణ్, ఉమా దామోదర్, పోశాల పద్మ, చింతాకుల అనిల్, భోగి సువర్ణ, కావేటి కవిత, పల్లం పద్మ, గుండు పూర్ణ చందన,డిఆర్ ఓ విజయలక్ష్మి, ఉప కమిషనర్ ప్రసన్నరాణి, తహశీల్దార్లు శ్రీకాంత్, ఇక్బాల్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







# ములుగు హస్తగతం పోరులో గెలిచేదెవరు..?

మొదటి పేజీ తరువాయి..

దక్కనుందా..? అనే చర్చలు ములుగు జిల్లా వ్యాప్తంగా జరుగుతోంది. అధిష్ఠానం అధ్యక్ష పదవుల ప్రకటించే తేదీ దగ్గర పడుతుడటంతో పార్టీ సంస్థాగత ఎన్నికల అంశం రోజురోజుకు హాట్ గా మారుతోంది.. డీసీసీ అధ్యక్ష పదవి కోసం జరుగుతున్న పోటీ రాజకీయ సమీకరణాలనే మార్చే పరిస్థితి నెలకొంది.

## - పైడాకులకు మళ్లీ డీసీసీ ఇచ్చి బుజ్జగించేనా..?

ములుగు జిల్లాలో రెండు పర్యాయాలు కాంగ్రెస్ అధ్యక్ష హోదాలో పనిచేసిన పైడాకుల అశోక్ కు మళ్లీ అధ్యక్ష పీఠం వరించేనా అనే చర్చ జరుగుతోంది. ఇటీవల స్థానిక సంస్థల రిజర్వేషన్లు ప్రకటించిన నేపథ్యంలో జడ్పీ చైర్ పర్సన్ స్థానం కోసం తీవ్రంగా శ్రమించిన పైడాకుల రిజర్వేషన్ ను ఎస్టీ మహిళకు కేటాయించడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యారు. మంత్రి సీతక్కకు ప్రధాన అనుచరుడిగా గుర్తింపు పొందిన పైడాకులకు సముచిత స్థానం కల్పించేందుకు హామీ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే రిజర్వేషన్ల అంశం కోర్టులో పెండింగ్ లో ఉండగా పాత పద్ధతిలో రిజర్వేషన్ వస్తే మాత్రం పైడాకుల ఆశలు సజీవం అయ్యేలా ఉన్నాయి. ఒకవేళ అలా కాకుంటే మాత్రం డీసీసీ అధ్యక్ష పదవిలో ఉన్న పైడాకుల అశోక్ కు మళ్లీ అదే స్థానం కట్టబెట్టే ఆలోచనలు సైతం అధిష్ఠానం, ఇటు మంత్రి సీతక్క చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే కొత్త ఎన్నికల నిబంధనల మేరకు రెండు సార్లు డీసీసీ పీఠం బాధ్యతలు నిర్వహిస్తే మూడోసారి ఛాన్స్ లేదనే సమాచారం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## - పాత తరమా..? కొత్త తరమా..?

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ప్రస్తుతం బీసీలకు ప్రాధాన్యత ఇచ్చే పనిలో పడింది. దేశ వ్యాప్తంగా బీసీ నినాదాన్ని ఎత్తుకున్న నేపథ్యంలో రాజకీయ సమీకరణాలను అనుసరించి ములుగు జిల్లాలో బీసీ కార్డును ఉపయోగిస్తుందా లేక పాత తరం నాయకుల్లో ముఖ్యులకు ప్రాధాన్యత కల్పిస్తుందా అనే చర్చ జరుగుతోంది. అయితే కాంగ్రెస్ పార్టీని ఏళ్ల తరబడి సిద్ధాంతం కోసం కట్టుబడి పనిచేస్తున్న నియోజకవర్గంలోని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మల్లాడి రాంరెడ్డి సైతంఈ డీసీసీ పదవి కోసం భారీ స్థాయిలో ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఇదే పేరు ఖరారు అయితే మాత్రం జిల్లాలో ఓసీ సామాజిక వర్గానికి సైతం సమన్యాయం చేసినట్లు అవుతుందని కాంగ్రెస్ వర్గాలు సైతం భావిస్తున్నాయి. అయితే పార్టీ నాయకత్వం ఇటీవలే మల్లాడి రాంరెడ్డికి రాష్ట్రస్థాయిలో పదవిలో కొనసాగుతుండగా మరొకరికి ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉంది. అయితే ఏళ్ల తరబడి ఈ పదవి కోసం ఎదురు చూస్తున్న మరో నాయకుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ సైతం ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే కొత్త తరం నాయకత్వం కూడా డీసీసీ పోస్టుకు పోటీలో ఉన్నారు. దీంతో ఎవరికి పీఠం దక్కుతుందోననే సందిగ్ధం నెలకొంది.

## - డీసీసీ పీఠం ఎంపిక మంత్రికి సవాలే..

ములుగు జిల్లా డీసీసీ పీఠం ఎంపిక అంశం స్థానిక మంత్రి సీతక్కకు సవాలుగా మారింది. ఏళ్ల తరబడి పార్టీ కోసం పనిచేసిన నేతల్లో ఎవరికి ఇవ్వాలి.. ఎవరిని బుజ్జగించాలో తేల్చుకోలేకపోతున్నారు. రిజర్వేషన్ల ప్రక్రియతోనే ప్రస్తుతం ఆయోమయంలో ఉన్న నాయకులు కోర్టు తీర్పుతో రిజర్వేషన్లు మారితే ఏవిధంగా స్పందించంలో అర్థంకాని స్థితిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో డీసీసీ అధ్యక్ష పీఠంపై మల్లగుల్లాలు పడుతున్నారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి ముఖ్య నాయకులతో చర్చలు జరిపి పోటీలో ఉండే వారి నిమినేషన్లను ఏఐసీసీ పరిశీలకులు స్వీకరించారు. ప్రస్తుత అధ్యక్షుడు పైడాకుల అశోక్ తోపాటు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లాడి రాంరెడ్డి, ఇర్సవడ్ల వెంకన్న, గొల్లపల్లి రాజేందర్ గౌడ్, చిడం రాంమోహన్ రావు, సూరపనేని నాగేశ్వర్ రావులు డీసీసీ పీఠం కోసం నామినేషన్లు వేశారు. రాష్ట్ర నాయకత్వానికి ఈ పత్రాలను అందజేసిన అనంతరం సామర్థ్యాలను అంచనా వేసి స్థానిక సంస్థల్లో తమ మార్కు చూపించుకునే నాయకున్ని ఎంపిక చేయనున్నారు. ఎంతమంది పదవి కోసం లైన్ లో ఉన్నా పాత నాయకుడు అయిన పైడాకులకే చివరికి పట్టం కట్టనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

# బీసీ జేఏసీ ఏర్పాటు ను విజయవంతం చేయండి

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్

జెడి మల్లంపల్లి , అక్టోబర్ 14(మేజర్ సూర్య న్యూస్): మంగళవారం మల్లంపల్లి మండల కేంద్రంలో జరిగిన బీసీల సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం మరో తెలంగాణఉద్యమం తరహా ఉద్యమ కార్యచరణకు శ్రీకారం చుట్టబోతున్నామని అన్నారు. కనీసం బీసీ లకు ఎంపీటీసీ,సర్పంచ్ జెడ్పిటిసి ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించరా అంటూ ప్రశ్నించారు. గత 30 ఏళ్ల నుండి బీసీల జనాభా గణనీయంగా పెరిగిన తగిన రిజర్వేషన్ లేక అన్ని రంగాల్లో బీసీలు వెనుకబడి ఉన్నారు. కనీసం స్థానిక ఎన్నికలలోనైనా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయలేరా ఇదెక్కడి వ్యవస్థ అని అన్నారు. మనమెంతో మనకంత వాటా కావాలని బీసీ బిడ్డలుగా ముక్త కంఠంతో చెబుతున్నాం మాకు రాజకీయాలు ముఖ్యం కాదు, రాజ్యాధికారం బీసీలకు కావాలి. అగ్రకులాల అధిపత్యంలో బీసీలు నలిగిపోతున్నారు అని శ్రీకాంత్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు .అందుకే బీసీ లందరూ రాజకీయాలకతీతంగా కుల సంఘాలు ప్రజా సంఘాలు ఐక్యతగా ఇదే ఆహ్వానంగా భావించి ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో 18వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ నిర్వహించే బందును విజయవంతం చేయడానికి ములుగు జిల్లా



కేంద్రంలో ని రిటైర్డ్ ఉద్యోగుల భవనం లో16వ తేదీ గురువారం ఉదయం జరుగుతున్న బీసీల జేఏసీ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు పోనుగోటి రవి, గోల్కొండ రాజు, మహమ్మద్ బాబుల్, బక్కి నాగరాజు,కుక్కల సంపత్, నాయకుల శేఖర్, నారోజు అఖిల్, మహమ్మద్ ఖలీల్, భాస్కర్ గౌడ్, చింత నిప్పుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### ఆదివాసి నాయకపోడు లక్ష్మీ దేవర్లకు మేడారం మహా జాతరలో

# విడిదీ సత్రాన్ని ఏర్పాటు చేయాలి

### ఆదివాసి నాయకపోడ్ ములుగు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్



ములుగు అక్టోబర్ 14 :(మేజర్ న్యూస్ సూర్య ): ఆదివాసి నాయకుడు సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ జాతీయ ఎస్టీ కమిషన్ కలవడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతరను పురస్కరించుకొని మేడారం మహా జాతరలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా సమ్మక్క సరాలమ్మ కు ఆడబిడ్డ అయినా ఆదివాసి నాయకపోడ్ కులదైవం ఆరాధ్య దైవమైన లక్ష్మీదేవరా ప్రతి మేడారం మహా జాతరకు జంపన వాగులో స్నానం ఆచరించి తథానంతరం సమ్మక్క సారమ్మ గద్దెలను ఆదివాసీ నాయకపోడు ఆచార సంస్కృతి సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించి తథానంతరం లక్ష్మీ దేవర్లు చెట్టుకు పుట్టకు ఎక్కడపడితే అక్కడ దేవర్లకు ఒక స్థానం అంటూ లేకుండా జనావాసంలో తొక్కుటలో ఉండటం జరుగుతుంది దీనివల్ల ఆదివాసి నాయకపోడ్ కులస్తులకు కీడు సంభవించే అవకాశం ఉందని ఆదివాసీ నాయకపోడ్ కులస్తులు పేద్దలు భావిస్తున్నారు . కావున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్ష్మీ దేవర్లు మేడారం మహా జాతరకు దాదాపుగా 150కి పైగా లక్ష్మీదేవర్లు మహా జాతరను ఆచరించే మొక్కలు అప్పజెప్పడం జరుగుతుంది కావున ఈ మొక్కలు అప్పజెప్పిన అనంతరం లక్ష్మీ దేవర్ల విడతి సత్రాన్ని ఏర్పాటు చేయవలసిందిగా జాటోత్ హుస్సేన్ నాయక్ ను కోరడం జరిగింది. అదే విధంగా ములుగు గట్టమ్మ దేవాలయం వద్ద అభివృద్ధి చేసేవిధంగా కార్యాచరణ చేయవలసిందిగా కోరారు. గట్టమ్మ దేవాలయానికి కావలసిన నిధులను వెంటనే రిలీజ్ చేయాలని కోరడం జరిగింది.

# రిజర్వేషన్ల సాధన కోసం 18న బంద్ విజయవంతం చేయాలి

### బీసీ రాజ్యాధికార సమితి జిల్లా మహిళా నాయకురాలు రజిత




గణపురం: రూరల్ అక్టోబర్14 మేజర్ న్యూస్ సూర్య :బీసీ జెఎసి ఆధ్వర్యంలో ఈనెల 18న తలపెట్టిన బంద్ ను విజయవంతం చేయాలని బీసీ రాజ్యాధికార సమితి జిల్లా మహిళా నాయకురాలు మేకల రజిత విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం కోసం బీసీ జెఎసి బంద్ తలపెట్టిందని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్, ఆదేశాలతో రాష్ట్ర కమిటీ సభ్యులు వంగ రవి యాదవ్ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా రిజర్వేషన్ సాధన కోసం కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అన్ని బీసీ సంఘాలు సంయుక్తంగా జేఏసీ ఏర్పాటు చేసి 42 శాతం రిజర్వేషన్ సాధించేందుకు చేపట్టిన బంద్ కార్యక్రమాన్ని బిసి వర్గాలన్నీ తమ బాధ్యతగా భావించి విజయవంతం చేయాలని రజిత అన్నారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

### వర్ధన్నపేట ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య



వర్ధన్నపేట అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య: రైతులు తమ పండించిన పత్తి పంటను విక్రయించేందుకు ప్రభుత్వం చేసిన సిసిఐ ద్వారానే అమ్మకాలు జరిపి ప్రభుత్వం మద్దతు ధర పొందా లని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య అన్నారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో మంగళవారం విలేఖర్లతో నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ పత్తి రైతు సోదరులకు 2025-26 సంవత్సరమునకు గాను ప్రభుత్వ కనీస మద్దతు ధర రూ. 8110 /- లుగా నిర్ణయించనైనది. రైతు సోదరులు తమ పత్తి సరుకును ప్రభుత్వ రంగ సంస్థ సీసీఐ వారికి అమ్ముటకు గాను జిన్నింగ్ మిల్లుకు తీసుకు వచ్చే ముందే వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా పత్తి పంట వేసినట్లు నమోదు తప్పని సరిగా చేసుకోవలె అన్నారు. తర్వాత సీసీఐ వారి కిసాన్ యాప్ నందు రిజిస్ట్రేషన్ చేసుకొని స్లాట్ బుక్ చేసుకొని రాగలరు అని సూచించారు .స్లాట్ బుక్ చేసుకొని వచ్చిన వారి కాటన్ మాత్రమే సీసీఐ వారు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే పత్తిని బాగా అరబెట్టి తేమ శాతం 12 % లోపు ఉండే విధంగా చెత్త చెదారం లేకుండా శుభ్రం చేసుకుని తీసుకురాగలరు. ఇలా తీసుకువొచ్చిన వారికి సరైన మద్దతు ధర లభిస్తుంది. పత్తి తేమ శాతం 8 నుండి 12 % లోపు ఉండవలెను. 8 శాతం కన్నా ఎక్కువగా ఉంటే ఒక్కో శాతం పెరిగే కొద్దీ క్వింటాలుకు రూ. 81 రూపాయలు తగ్గును. 12 శాతం కన్నా ఎక్కువగా ఉన్న పత్తిని సీసీఐ వారు కొనుగోలు చెయ్యరు. తదుపరి జిన్నింగ్ మిల్లుకు వచ్చేటపుడు రైతు వెంట ఆధార్ కార్డ్ జీరాక్స్ , పట్టాదారు పాస్ బుక్ జీరాక్స్ , ఆధార్ కార్డుకు లింక్ అయిన సెల్ నంబర్ వెంట తెచ్చుకోగలరు. ఆధారుతో అనుసందానం అయిన బ్యాంకు నందు మాత్రమే మీ యొక్క పత్తి అమ్మిన డబ్బులు జమచేయబడును కావున రైతులు గమనించగల రు అని పేర్కొన్నారు. రైతుల సౌకర్యార్థం పత్తి కొనుగోళ్ల సంబంధిత సేవలకై ఫోన్ నెంబర్ 18005995779 , వాట్సప్ చాట్ సేవలకై 8897281111 లను వినియోగించు కోగలరని రైతులకు విజ్ఞప్తి చేస్తున్నాము. రైతులు తాము ఆరు కాలం కష్టపడి పండించిన పత్తిని మధ్య ధళారులకు అమ్ముకొని మోసపోకుండా సీసీఐ కొనుగోలు కేంద్రం వద్ద మాత్రమే అమ్ముకొని మద్దతు ధర పొందగలరని కోరనైనది.




# పౌష్టిక ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం

### సిడిపిఓ మల్లీశ్వరి

తాడ్వాయి అక్టోబర్ 14మేజర్ న్యూస్ సూర్య : పౌష్టిక ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం అసిద్ధిస్తుందని సిడిపిఓ మల్లేశ్వరి సూచించారు. తాడ్వాయి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తాడ్వాయి, గోవిందరావుపేట మండలాల అంగన్వాడి కార్యకర్తలతో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో పోషణ మాసం కార్యక్రమం పై అవగాహన సమావేశం నిర్వహించారు. దీనిని పురస్కరించుకొనిసీడీపీఓ మల్లేశ్వరి మాట్లాడుతూ ప్రతి ఒక వ్యక్తి కి పౌష్టిక ఆహారం తో ఆరోగ్యవంతమైన జీవితం లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు నిత్యం ఆహార అలవాట్లు లో పౌష్టికాహారం సమకూర్చుకోవాలని సూచించారు. ఈ సమాచారం ప్రజలకు అవగాహన కల్పించినట్లయితే సమాజానికి మేలు చేసిన వారు అవుతారని అన్నారు.పోషక ఆహారం అనేది మహిళలు,పిల్లలు,ఆడ, మగ బేధం లేకుండా అందరు గ్రామాలలో దొరికే కూరగాయలు, ఆకు కూరలు, చిరుదన్యాలు, తృణధాన్యాలు, పాలు, పండ్లు, సాయానికి తింటే ఆరోగ్యవంతమైన జీవితంతో ఉండటం వలన ఆరోగ్యావంతమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు. దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి చైతన్యవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విజయ,సుమతి, శారదా,అరుణ, భాగ్య లక్ష్మి, బ్లాక్ కోఆర్డినేటర్ శ్రావణి, యూడీసీ రఘువిర్, జూనియర్ అసిస్టెంట్ శిరీష, ఎన్ జి ఓ అనిల్ కుమార్, తాడ్వాయి, గోవింధరావుపేట మండలాల ఆంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ వ్యవసాయ కూలీలకు ఉపకరణాల పంపిణీ



గణపురం:, రూరల్ అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని పరశురాంపల్లి గ్రామంలో150 మంది మహిళా వ్యవసాయ కూలీలకురోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సహకారం తోసేవా స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వ్యవసాయ ఉపకరణాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ మాట్లాడుతూ వ్యవసాయ కూలీల కొరత ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామాల్లో ఉన్నకొద్ది మంది కూలీలకు తక్కువ శ్రమ తో పనులు చేసే విధంగా పనిముట్లు అందించాలనే ఉద్దేశ్యం తో రోటరీ క్లబ్ వరంగల్ సహకారం పనిముట్లు అందించటం జరిగిందని,ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కొండూరు శివ ప్రసాద్ క్లబ్ మెంబెర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆదర్శ రైతు కట్కూరి తిరుపతి రెడ్డి లతో పాటు మహిళలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల ఆర్థిక సాయం



గణపురం రూరల్ అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య :బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతే కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నగరంపల్లి గ్రామానికి చెందిన మేకల సలేంద్రం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 3 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తొట్ల రాజగోల్ల జాలిగాపు రవి శ్రీ పెల్లి రమణాచారి ఈడబోయిన గట్టయ్య వెంగళ బుచ్చయ్య మంగ గోపాల్ మంగరాజు సమ్మయ్య సిద్దు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



**లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేత**

**అర్హులైన నిరు పేదలందరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు**

**మరో 3,500 ఇందిరమ్మ ఇల్లు రాబోతున్నాయి**

**ఇళ్ల మంజూరుకు ఎవరికీ ఒక్క రూపాయి లంచం ఇవ్వవద్దు**

**ఎంపీ కడియం కావ్య,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**





స్టేషన్ ఘనపూర్, అక్టోబర్14,మేజర్ న్యూస్(సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని, అందుకే సంక్షేమ పథకాలన్నీ మహిళల పేరు మీదనే అమలు చేస్తుందని ఎంపీ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణి కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య , స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 256మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంజూరు పత్రాలను అందజేశారు. అలాగే డిఆర్ డిఏ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు వ్యవసాయ మోటార్లను పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మహిళల పక్షపాతిగా నిలిచిందన్నారు. మహిళలు బాగుపడితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కె వంట గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలను అమలు చేస్తుందని చెప్పారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని గత పాలకులు నిర్లక్ష్యం చేశారని విమర్శిస్తూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నాయకత్వంలో ఆ ప్రాంతం అభివృద్ధి దిశగా సాగుతోందన్నారు. స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి 1,075 కోట్లతో నియోజకవర్గంలో విస్తృత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు.కావున ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు గా నిలవాలని ఎంపీ కోరారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజల స్వంత ఇంటి కళను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. అందులో భాగంగానే రాష్ట్రంలో 22వేల 500కోట్ల రూపాయల ఖర్చుతో 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను చేపట్టిందన్నారు. ఈ క్రమంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 3వేల 500 ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఇప్పటి వరకు 3360ఇళ్లకు మంజూరు పత్రాలు అందజేశామని అందులో 95శాతం ఇల్లు పనులు ప్రారంభమై వివిధ దశలలో ఉన్నాయన్నారు. రాబోయే 2,3 నెలలలో మరో 3,500ఇల్లు రాబోతున్నాయని అర్హులైన వారు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత కలిగిన పేదలందరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం ఎవరికీ కూడా ఒక్క రూపాయి లంచం ఇవ్వవద్దన్నారు.ఈ రోజు మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే పనులు ప్రారంభించుకోవాలని సూచించారు. బిల్లుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బ్యాంక్ అకౌంట్ తో ఆధార్ లింకేజి వంటి వాటిని సరిచూసుకోవాలన్నారు. అధికారులు లబ్ధిదారులకు అందుబాటులో ఉంటూ సకాలంలో బిల్లులు వచ్చే విధంగా సలహాలు సూచనలు చేయాలనీ సూచించారు. ఆర్థిక వెసులుబాటు లేని వారికీ మహిళా సంఘాల ద్వారా లోన్ మంజూరు చేసే విధంగా ఎంపిడివో లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్హులైన పేద ప్రజలకు స్వంత ఇంటి కళను నెరవేర్చాల్లన్నదే తన కోరిక అని వ్యాఖ్యానించారు.తనకు రాజకీయ జీవితానిచ్చిన నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉన్నానని నియోజకవర్గ అభివృద్దే తన ఎజెండా అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనగామ, హన్మకొండ జిల్లాల హౌసింగ్ పీడీలు మాత్రు నాయక్, హరికృష్ణ, స్టేషన్ ఘనపూర్ ఆర్డివో వెంకన్న, మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,హౌసింగ్ డీఈ చంద్రశేఖర్,ఏఈ అఖిల,తహసిల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడీఓ విజయశ్రీ,మున్సిపల్ కమిషనర్ రాధా కృష్ణ, కాంగ్రెస్ పార్టీ, మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి వివిధ మండలాల ఎంపిడివోలు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే సంఘటన్ సృజన్ అభయాన్ కార్యక్రమం

**పారదర్శకంగా జిల్లా అధ్యక్షుల ఎన్నిక**

**ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్**

**సంఘటన్ సృజన్ అభయాన్ కార్యక్రమం లో**

**పాల్గొన్న ఏఐసీసీ, పీసీసీ పరిశీలకులు**





పరకాల, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ సూర్య: ప్రజాసేత్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం సంఘటన్ సృజన అభయాన్ కార్యక్రమ మని ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ అన్నారు. మంగళవారం పరకాల పట్టణంలోని 'లలిత కన్వెన్షన్ హాల్' నందు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన'సంఘటన్ సృజన్ అభియాన్ – ఏఐసిసి, పిసిసి పరిశీలకులతో' పరకాల నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి పరిశీలకులుగా ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య ,పిసిసి కో ఆర్డినేటర్ ఆదర్శ్ జైస్వాల్, అబ్జర్వర్ లుగా దుర్గం భాస్కర్, మసూద్, రేణుక లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే నేతృత్వంలో పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో గుజరాత్ వేదికగా ప్రారంభమైన కాంగ్రెస్ సంఘటన్ శ్రియన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా దేశ వ్యాప్తంగా నూతన డీసీసీ ఎంపిక ప్రక్రియ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం మేరకు ఉంటుందని అన్నారు. సంఘటన్ సృజన్ అభియాన్' కార్యక్రమం ద్వారా క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ నాయకులు, పార్టీ ప్రతినిధుల అభిప్రాయాలతోనే డీసీసీ అధ్యక్షుడి నియామకంపై ఏఐసీసీ నేతృత్వంలో టీపీసీసీ ఆధ్వర్యంలో తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. బ్లాక్ స్థాయిలో నేతల అభిప్రాయంతో పాటు నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహించి అందరి అభిప్రాయం తీసుకుని ఏఐసీసీ కి అందజేస్తారని పేర్కొన్నారు. ఏఐసీసీ అగ్రనాయకులు అన్ని కోణాల్లో ఆలోచించి అధ్యక్షుడి నియామకం పై నిర్ణయం తీసుకుంటారని వివరించారు. క్రింది స్థాయిలో నాయకులు, కార్యకర్తల అభిప్రాయం మేరకు అధ్యక్షుడిని నిర్ణయించడం శుభ పరిణామమన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు, నాయకులకు తప్పకుండా పదవులు వస్తాయని తెలిపారు. అనంతరం నియోజకవర్గం లోని మండలాల నుంచి నాయకుల అభిప్రాయాలను నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# నిర్మాణ పనులు వేగవంతంగా జరగాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్**

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, అక్టోబర్ 14, మేజర్ న్యూస్: నిర్మాణ పనులు వేగవంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.మంగళవారం జనగామ మండలం పెంబర్తి గ్రామం వద్ద రూ.5 కోట్ల తో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో కలిసి కలెక్టర్ సందర్శించి పరిశీలించారు.నిర్మాణ పనులు వేగవంతంగా జరగాలని జాప్యం తగదన్నారు. పనులు నాణ్యత పరంగా చేపట్టే విధంగా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.







# చేనేత వస్త్రాలను ధరిస్తూ పరిశ్రమను ప్రోత్సహించాలి

**ప్రధాన న్యాయమూర్తులు నిర్మల గీతాంబ, పట్టాభి రామారావు**

**కోర్టు ప్రాంగణంలో 4 రోజులు ఎగ్జిబిషన్ కం సేల్స్ కౌంటర్**

వరంగల్ లీగల్ :అక్టోబర్ 14: మేజర్ న్యూస్ (సూర్య): చేనేత వస్త్రాలను ధరిస్తూ, ఆ పరిశ్రమను ప్రోత్సహించాలని వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి బి. నిర్మల గీతాంబ, డాక్టర్ కె పట్టాభి రామారావు అన్నారు. హనుమకొండ జిల్లా కోర్టు ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర చేనేత పారిశ్రామిక సహకార సంఘం వరంగల్ డివిజన్ ఆధ్వర్యంలో చేనేత వస్త్రాల ఎగ్జిబిషన్ కం సేల్స్ కౌంటర్ ను మంగళవారం ప్రధాన న్యాయమూర్తులు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ మాట్లాడుతూ స్థానిక చేనేత పరిశ్రమను నిలబెట్టడానికి మనం అందరం చేనేత వస్త్రాలను ధరిస్తూ చేనేత పరిశ్రమను ప్రోత్సహించాలన్నారు.హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి డాక్టర్ కె పట్టాభి రామారావు మాట్లాడుతూ చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా, స్వదేశీ పరిశ్రమకు బలం చేకూర్చిన వారమవు తామన్నారు.ఈ క్రమంలో వరంగల్ జిల్లా న్యాయవాద సంఘం అధ్యక్షులు వలుస సుధీర్ మాట్లాడుతూ చేనేత వస్త్రం అంటే కేవలం వస్త్రమే కాదని, ప్రతి నూలు తంతువులో ఒక కళాకారుడి శ్రమ, ఒక కుటుంబం ఆశ, దాగి ఉంటుందని, ఆకలి చావుల బారిన పడుతున్న పేద చేనేత శ్రామికులకు సహకారం అందించి ప్రోత్సహించడం సమాజ బాధ్యతన్నారు.చేనేత ఎగ్జిబిషన్ కం డిస్కౌంట్ సేల్స్ కౌంటర్ శుక్రవారం వరకు నాలుగు రోజులపాటు కొనసాగుతుందని చేనేత సహకార సంఘ నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయవాద సంఘం ప్రధాన కార్యదర్శి దండపంతుల రమాకాంత్, న్యాయవాద సంఘం కార్యవర్గం, పలువురు సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ రైతుల పేరుతో 1.86 కోట్ల మోసం చేసిన ఇద్దరు అరెస్టు

**రిమాండ్ కు తరలింపు: ఎసిపి సతీష్ బాబు**

శాయంపేట, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ సూర్య : ఐకేపీ సెంటర్లలో నకిలీ నకిలీ రైతుల పేరుతో ఘరానా మోసానికి పాల్పడిన వ్యక్తులపై శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కాగా నేరస్తులైన కాట్రపల్లి గ్రామానికి చెందిన డాటా ఎంట్రీ ఆపరేటర్ వాంకుడోత్ చరణ్ (29) మరియు కాట్రపల్లి క్లస్టర్ ఐకెపి సెంటర్ ఇంచార్జ్ అల్లే అనిత (35) ఇద్దరు నేరస్తులను అరెస్టు చేసినట్లు పరకాల ఏసీపి సతీష్ బాబు, శాయంపేట పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి రంజిత్ రావు తెలిపారు. ఐకెపి సెంటర్లో ట్యాబ్ ఆపరేటర్ గా పనిచేస్తున్న చరణ్ నుండి 20వేల నగదు రూపాయలను, సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కాట్రపల్లి ఐకెపి సెంటర్ ఇంచార్జ్ అనిత వద్ద నుండి సెంటర్ కు సంబంధించిన ట్యాబును, టోకెన్ షీట్ బుక్కును, సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎసిపి సతీష్ బాబు తెలిపారు.




## తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్



రాయపర్తి,అక్టోబర్ 14(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సాదబైనమా దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో తహసిల్దార్ శ్రీనివాస్,డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఆర్ఐ చంద్రమోహన్,ఏఆర్ఐ సంధ్య రాణి,సర్వేయర్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాజీపేటకు రానున్న సీఎం రేవంత్ రెడ్డి

**ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి**


**బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన సీపీ**



కాజీపేట, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ సూర్య: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు( బుధవారం) కాజీపేటకు రానున్నారు. బుధవారం(నేడు) కాజీపేట లోని పి.జి.ఆర్ గార్డెన్స్ లో జరిగే నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దశ దిన ఖర్మ కార్యక్రమానికి రాష్ట్ర



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతుండటంతో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులతో కలసి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి భద్రత కోసం తీసుకోవలసిన చర్యలపై అధికారులకు సిపి పలు సూచనలు చేశారు.






## వరంగల్ నిట్ లో టెక్నోజియన్ ఆవిష్కరణకు నాంది



కాజీపేట అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) ప్రతి ఏటా నిర్వహించే సాంకేతిక మహోత్సవాన్ని ఎన్ఐటి వరంగల్ ఈ సంవత్సరం అక్టోబరు 24-25 తిరిగి నిర్వహించనున్నారు. ఎన్ ఐ టి డబ్ల్యూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వార్షిక సాంకేతిక ఉత్సవం (టెక్నోజియన్) భారతదేశం యొక్క ప్రధాన విద్యార్థి-ఆధారిత సాంకేతిక ఈవెంట్లలో ఒకటిగా స్థిరపడింది. దేశ వ్యాప్తంగా 7 వేల మంది పాల్గొనే వారిని స్థిరంగా ఆకర్షిస్తోంది. ఈ సంవత్సరం ఎడిషన్ 2 లక్షలు ఆకట్టుకునే ప్రైజ్ పూల్ను అందజేస్తూ సృజనాత్మకత మరియు ఆవిష్కరణల సరిహద్దులను ముందుకు తెస్తుందని వాగ్దానం చేసింది. హాజరీలు విభిన్నమైన ఈవెంట్లు, పోటీలు మరియు సాంకేతికత ప్రదర్శనలను కలిగి ఉండే రెండు రోజులపాటు యాక్షన్-ప్యాక్డ్ కోసం ఎదురుచూడవచ్చు, అన్నీ సాంకేతిక పురోగతిని జరుపుకోవడానికి మరియు ప్రోత్సహించడానికి రూపొందించబడ్డాయి. యువ మనస్సులను ప్రేరేపించే మరియు ప్రతిభను పెంపొందించే దాని వారసత్వంతో, టెక్నోజియన్ '25 ఒక మైలురాయి ఈవెంట్గా సెట్ చేయబడింది, సరిహద్దులు దాటి ఆవిష్కరణల సాధనలో భారతదేశం యొక్క ప్రకాశవంతమైన విద్యార్థులను ఏకం చేసే సంప్రదాయాన్ని ఎన్ఐటి వరంగల్ కొనసాగిస్తుంది.

## కార్పొరేటర్ ను పరామర్శించిన మేయర్

### కార్పొరేటర్ భర్త హఠాన్మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చెందిన చేసిన మేయర్

వరంగల్ టౌన్, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ సూర్య: బల్దియా పరిధి లోగల 8 వ డివిజన్ కు చెందిన కార్పొరేటర్ బైరి లక్ష్మి భర్త బైరి సాంబయ్య హఠాన్మరణం పట్ల నగర మేయర్ గుండు సుధారాణి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా మంగళవారం హన్మకొండ లోని కుమార్ పల్లి మార్కెట్ ప్రాంతం లో గల వారి స్వగృహానికి వెళ్ళిన మేయర్ కార్పొరేటర్ భర్త పార్థివ దేహం పై పూలమాల ఉంచి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరా మర్శించి ఓదార్చారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ కార్పొరేటర్ భర్త ఆకస్మిక మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని ఆ భగవంతుడు వారి కుటుంబసభ్యులకు మనో నిబ్బరాన్ని ఆత్మ స్థైర్యాన్ని ఇవ్వాలని కోరుతున్నట్లు మేయర్ తెలిపారు. కార్పొరేటర్ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో కార్పొరేటర్లు పల్లం పద్మ గుండు చందన గురుమూర్తి శివ కుమార్ తదితరులు ఉన్నారు.





# ఆర్‌బి అధికారుల జాడ ఎక్కడ ?

### దంతాలపల్లి నుండి సూర్యాపేట వెళ్లే మెయిన్ రహదారి గుంతలమయం

### పట్టించుకోని ఆర్అండ్‌బి అధికారులు

### స్థానిక ఎమ్మెల్యే ,జిల్లా కలెక్టర్ స్పందించాలని కోరుతున్న ప్రయాణికులు



తొర్రూరు డివిజన్ అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు డివిజన్ పరిధిలో దంతాలపల్లి మండల కేంద్రం నుండి సూర్యాపేట వెళ్లే మెయిన్ రహదారిపై గుంతలు పడి ప్రయాణికులకు ప్రమాదకారిగా మారిన ఆర్ అండ్ బి అధికారులకు చీమకుట్టినట్లు లేకపోవడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం మూలంగా అధికారులు ఉన్నట్టా లేనట్టా అని



స్థానికులు బావాటంగా చర్చించుకుంటున్నారు. రాత్రిపూట ప్రయాణం చేయాలంటే ఎవరికి ఎక్కడ ప్రమాదం పొంచి ఉందో తెలియని దిక్కుతోచని స్థితిలో ప్రయాణికులు ఇక్కట్లు పడుతున్నారు. కానీ అధికారులు మాత్రం మొద్దు నిద్ర వినడం లేదు, దంతాలపల్లి మండల కేంద్రం కావడంతో చుట్టుపక్కల గ్రామాలు ప్రజలు ఈ మెయిన్ రహదారి పైన నిత్యం ప్రయాణం చేస్తూ ఉంటారు. ఇలాంటి సమయంలో రహదారి ప్రయాణికుల ప్రాణాలకు ప్రమాదకారిగా మారడంతో, ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు తర్జనభరిజన అవుతున్నారు. అటు అధికారులు గానీ ఇటు ప్రజాప్రతినిలు గాని పట్టించుకోకపోవడంతో ప్రయాణికుల పరిస్థితి 'మూల్గే నక్క మీద తాటి పండు పడ్డట్టుగా'మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ప్రజా పాలన అంటూ ప్రగల్భాలు పలుకుతుంది తప్ప ప్రజల భద్రతను సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని ప్రజలు నివ్వరపోతున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి దంతాలపల్లి మండల కేంద్రం నుండి సూర్యాపేటకు వెళ్లే రహదారి నీ పునర్నిర్మానం చేపట్టి స్థానిక ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.





## భీష్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా నాయకులు

రాయపర్తి అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని సన్నూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుందూరు భీష్మారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న జిల్లా నాయకులు బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు తక్కల్లపల్లి రాజేశ్వరరావు ఆరూరి రమేష్ తో పాటు హనుమకొండ ఏకశిలా హాస్పిటల్ చైర్మన్ కుందూరు కర్ణాకర్ రెడ్డి గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు కేయూ దూరవిద్య ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ చాగంటి శ్రీనివాస్ ప్రముఖ బిల్డర్ విపిన్ పాల్ రెడ్డి వర్ధన్నపేట మాజీ సర్పంచ్ గాడి పెళ్లి రాజేశ్వరరావు లు మంగళవారం భీష్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అతని కుమారుడు విక్రమ్ రెడ్డిని పరామర్శించి ఓదార్చారు భీష్మా రెడ్డికి వారికున్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు భీష్మారెడ్డి మృతి వారి కుటుంబానికి తీరని లోటు అన్నారు



ఆయన కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు





# చేనేత కార్మికుల ఆకలి కేక

### రెండు నెలల పదిహేను రోజులుగా అందని వేతనాలు

### సంఘ భవనం ముందు ధర్నాకు దిగిన కార్మికులు

శాయంపేట, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ సూర్య : చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయ సంఘ పాలకవర్గం కార్మికులను పట్టించుకోకుండా గత రెండు నెలల 15 రోజులుగా వేతనాలు చెల్లించకుండా కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని మంగళవారం ధర్నాకు ఉపక్రమించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ చేనేత సహకార సంఘం లో కార్మికులకు జీతాలు చెల్లించకుండా మభ్యపెడు తూ పని చేయించుకుంటున్నారని, తాము ఆకలితో అలమ టిస్తున్న పట్టించుకోవడంలేదని పాలకవర్గం పై మండిప డ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడు స్తున్నా నూతన పాలకవర్గ ఎన్నికలను నిర్వహించకపో వడంతో గతంలో ఏర్పడిన పాలకవర్గమే సంఘాన్ని పరిపా లిస్తున్నారని, సంబంధిత అధికారులు కూడా కార్మికులను పట్టించుకోవ డంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 45 సంవత్సరాలుగా కార్మికుడిగా పని చేస్తున్న ఏనాడు కార్మికులకు వేతనాలు చెల్లించకుండా ఉన్న పాలకవర్గం లేదని, ఇప్పుడున్న పాలకవర్గ అసమర్థతతోనే తమకు వేతనాలు అందడం లేదని ఆవేదన చెందారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకవర్గం స్పందించి తమకు వేతనాలను చెల్లించాలని కోరారు.రెక్కా డితే కానీ డొక్కాడని కార్మికులతో పాలకవర్గం కానీ అధికారులు కానీ ఆడుకోవద్దని, కార్మికుల కష్టాలను గుర్తించి వెంటనే వేతనం చెల్లించాలని లేనిపక్షంలో ధర్నాను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో కార్మిక నాయకులు పూల ఐలుమల్లు, ఆకునూరి జనార్ధన్, కందగట్ల కుమారస్వామి, మంత్రి అశోక్, కార్మికులు బాసని లక్ష్మీనారాయణ, సాంబయ్య, వెంకటేశ్వర్లు, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.





# అకాల వర్షంతో ఆగమాగం రైతన్నలకు తీవ్ర నష్టం

### రైతు కష్టం నీటి పాలు

### చేతికొచ్చిన పంట నష్టపోవడంతో

### ఆందోళనలో రైతన్నలు

కొత్తగూడ అక్టోబర్ 14 (మేజర్ న్యూస్ (సూర్య): అరకాలం కష్టపడి పండిస్తున్న రైతన్నలకు నష్టాలు కన్నీళ్లు మిగులుతున్నాయి. కొత్తగూడ మండలంలో ఆదివారం రాత్రి కురుసినా వర్ష నికి వరి రైతులు ఆగమాగం అవుతున్నారు. మండలంలోని పోగుళ్ళపల్లి గ్రామానికి చెందిన రైతులు బైరబోయిన మొగిలి, పంజ రాజు, మెరుగు ఐలయ్య, బానోత్ రమేష్, బోనగిరి ప్రభాకర్,ల వరి పంటఅధిక వర్షాలకు వరి పంటలు సుమారుగా,20 ఎకరాలు నీటిలో మునిగి నేల మట్టమైనవి చేతికి వచ్చే సమయంలో వర్షాలు కురవడంతో వరి పంట నేలమట్ట మైనందున పెట్టిన పెట్టుబడి రాక చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియడం లేదని రైతులు వాపోతున్నారు ప్రభుత్వపరంగా సహాయం చేయాలని రైతులు కోరుతున్నారు.




# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### -టౌన్ సీఐ మహేందర్ రెడ్డి

### -ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన కార్యక్రమం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14,మేజర్ న్యూస్ (సూర్య): సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మహబూబా బాద్ టౌన్ సీఐ మహేందర్ రెడ్డి అన్నారు.మహబూబాబాద్ పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో విద్యార్థులు ఎక్కువగా ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇతర ఆన్లైన్ గేమ్స్, వాట్సాప్ వీడియో కాల్స్, ఆన్లైన్ అరెస్ట్ లు, ఓటీపీ లు మెదలగు ఆన్లైన్ మోసాలకు గురవుతున్నారన్నారు. మరియు అట్టి నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలని, మరియు విద్యార్థులను ఉద్దేశించి ఇంట్లో తల్లి తండ్రులకు, పెద్దలకు కూడా ఇట్టి నేరాల పట్ల అవగాహన కల్పించాలని చెప్పారు, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి మరియు స్థానిక పోలీస్ వారికి పిర్యాదు చెయ్యాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యంతో పాటు సుమారు 100 మంది విద్యార్థిని విద్యార్థులు మరియు మహబూబాబాద్ టౌన్ ఎస్సై శివ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల ప్రత్యేక అధికారుల వసతి గృహాల్లో తనిఖీలు

### కలెక్టర్ ఆదేశాలకు కదిలిన యంత్రంగాం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 14, మేజర్ న్యూస్ (సూర్యా): ప్రభుత్వ సూచనలు జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఆదేశాల మేరకు జిల్లాలో మూడు రోజులు హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, శానిటేషన్, ఫుడ్ సేఫ్టీ క్వాలిటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కేజీవీబీ అన్ని విద్యాసంస్థల వసతి గృహాలలో తనిఖీల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. విద్యార్థినీ, విద్యార్థులకు సంబంధించి వసతి గృహాలు, పాఠశాలల్లో పిల్లలకు పౌష్టిక ఆహారం నాణ్యమైన సాంకేతిక విద్య, సానిటేషన్, డైట్ మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్, భోజనం, డిన్నర్, స్నాక్స్, పరిసరాల పరిశుభ్రత పిల్లల ఆరోగ్య, మానసిక వైద్య పరీక్షలు చేపట్టి ఉన్నత విద్యా ప్రమాణాలను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని అందుకోసం మండల స్థాయి ప్రత్యేక అధికారులను, తాసిల్దారులను, ఎంపీడీ వోలను, సంబంధిత అన్ని విభాగాల అధికారులను తమ పరిధిలో గల వసతి గృహాల తనిఖీ పరిశీలన చేసి పరిస్థితి గమనించి నివేదికలు అందించుటకు ఆదేశిం చడం జరిగింది. అందులో భాగంగానే మంగళవారం మహబూబాబాద్ జిల్లాలోని వివిధ మండల ప్రత్యేక అధికారుల వసతి గృహాల పర్యటించిన వివరాలు. బయ్యారం మండల ప్రజా పరిషత్, వసతి గృహాల ప్రత్యేక అధికారి జడ్పీ సీఈవో పురుషోత్తం, నెల్లికు దురు మండల ప్రత్యేక అధికారి మరియాన్న,మరిపెడ మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, డోర్నకల్ మండల ప్రత్యేక అధికారి నరసింహమూర్తి ,కొత్తగూడ మండల ప్రత్యేక అధికారి వేముల సురేష్ లు పర్యటించి పరిశీలించారు.









# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**నడికూడ మండలం రాయపర్తి లోని ప్రభుత్వ ఉన్నత,**

**ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన జిల్లా కలెక్టర్**









నడికూడ, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచి, ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. మంగళవారం నడికుడ మండలం రాయపర్తి లోని ప్రభుత్వ ఉన్నత , ప్రాథమిక పాఠశాలలు, రెండు అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. పాఠ్యాంశాలకు సంబంధించి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి అభ్యసన స్థాయిలను పరీక్షించారు. పాఠశాలల్లో అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం అమలు తీరు గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకుని వంట గదులను పరిశీలించి మెనూ గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతిని మరింత మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఉన్న రెండు అంగన్వాడి కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు అందిస్తున్న మెనూ చార్ట్ ను జిల్లా కలెక్టర్ అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు అందిస్తున్న కార్యక్రమాలను గురించి ఆరా తీశారు. అంగన్వాడి కేంద్రాలలోని వంట గదులను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, తహసీల్దార్ రాణి, మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల స్వామి, భరత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బెస్ట్ అవైలబుల్ విద్యార్థులకు విద్య బోధనలో ఇబ్బందులు కలగకుండా చూడాలి

### ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, అక్టోబర్ 14, మేజర్ న్యూస్: బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థులకు విద్యాబోధనలో ఇబ్బందులు కలగకుండా చూడాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క₹ అధికారులను ఆదేశించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యకు సంబంధించి మంగళవారం హైదరాబాదు నుంచి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ఉన్న ఇబ్బందుల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఎలాంటి కారణాలతో ఆయా విద్యార్థులకు విద్యా బోధనలో ఆటంకాలు కలిగించవద్దని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, బెస్ట్ అవైలబుల్ స్కూల్ యాజమాన్యాలతో సమావేశాలు నిర్వహించాలన్నారు.ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తుందని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల పిల్లలకు మెరుగైన మౌలిక వసతులతో కూడిన విద్యా బోధనను అందించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డిఎస్డిఓ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.




## ట్రాన్స్ ఫర్ స్టేషన్ నిర్వహణ సమర్థవంతం గా నిర్వహించాలి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**పోతన నగర్ ట్రాన్స్ ఫర్ స్టేషన్ ను సందర్శించిన మేయర్**

**ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో వాహనాల వాటర్ సర్వీసింగ్**

**పాయింట్ ల ఏర్పాటు కు ఆదేశం**



వరంగల్ టౌన్, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ సూర్య: ట్రాన్స్ ఫర్ స్టేషన్ నిర్వహణ సమర్థవంతం గా నిర్వహించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులకు సూచించారు. మంగళవారం వరంగల్ పరిధి పోతన నగర్ లో బల్దియా నిర్వహిస్తున్న సెకండ్ ట్రాన్స్ ఫర్ స్టేషన్ ను మేయర్ ఆకస్మికం గా తనిఖీ చేసి నిర్వహణ తీరును క్షేత్ర స్థాయి లో సందర్శించి పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ట్రాన్స్ఫర్ స్టేషన్ ఆవరణలో ప్లాంటేషన్ కోసం చుట్టూ వదిలిన స్థలంలో మొక్కలు నాటడానికి చర్యలు చేపట్టి ప్లాంటేషన్ జరిగేలా చూడాలని తెలిపారు. ట్రాన్స్ఫర్ స్టేషన్ లో లీచెట్ అనేది నిలువ ఉండకుండా డ్రైన్ ద్వారా వెళ్ళి స్టోర్ పాయింట్ లోకి చేరుకునే విధం గా ఏర్పాటు ఉండాలని , ట్రాన్స్ఫర్ స్టేషన్ చెత్త తో కూడిన డంప్ యార్డ్ లాగా ఉండకుండా ఎప్పటికపుడు ఆవరణ ను శుభ్రం గా ఉంచుతూ ఇండోర్ (మధ్య ప్రదేశ్) లో ఏవిధం గా పరిశుభ్రం గా నిర్వహిస్తునారో ఆ తీరు గా ఉండేలా చూడాలని అన్నారు. సమయ నిర్వహణ ను పాటిస్తూ స్వచ్ఛ ఆటో ల ద్వారా వచ్చే చెత్త ను ఎప్పటికపుడు డంప్ యార్డు కు తరలించాలని ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో రెండు వాటర్ సర్వీసింగ్ పాయింట్ ను ఏర్పాటు చేసి చెత్త అందజేసిన అనంతరం వాహనాలు వాటర్ సర్వీసింగ్ చేసుకోని వెళ్ళే లా చూడాలని తద్వారా వాహనాలలో మిగిలిపోయి ఉండే లీచెట్ తొలగించబడి వాహనాలు దెబ్బతినకుండా మరమ్మతులకు గురికాకుండా దీర్ఘ కాలం పనిచేస్తాయని తెలిపారు. ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో పని చేసే సిబ్బంది మాస్క్ లు గ్లౌజులు తప్పని సరిగా ధరించాలని, వాహనాలకు చిన్న చిన్న రిపేర్లు ఉంటే డ్రైవర్ లు వాటిని సరిచేసుకోవాలని ప్రస్తుతం ఉన్న కంటైనర్ లకు తోడు అదనం గా మరో కంటైనర్ అందుబాటు లో ఉంచుకుంటూ చెత్త తరలింపు లో జాప్యం జరగకుండా చూడాలని పేర్కొన్నారు. ట్రాన్స్ ఫర్ స్టేషన్ కు సంబంధించిన హార్టికల్చర్ ఇంజనీరింగ్ పనులకు సంబంధించి ఎలాంటి జాప్యం లేకుండా సమన్వయం తో పని చేయాలని మేయర్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ ఈ సత్యనారాయణ, సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ,సి హెచ్ ఓ రమేష్, ఏం హెచ్ ఓ డా.రాజేష్ ,ఈ ఈ లు రవి కుమార్ మహేందర్, డి ఈ లు రాజ్ కుమార్ ,కార్తీక్ రెడ్డి ,రాగి శ్రీకాంత్, సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను ,ఏ ఈ లు నరేష్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# వీధి దీపాలు సక్రమం గా పనిచేసేలా చూడాలి



### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### ఎలక్ట్రికల్ సిబ్బంది తో వీధి దీపాల నిర్వహణ పై సమీక్ష

వరంగల్ టౌన్, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ సూర్య: బల్దియా వ్యాప్తం గా అన్ని డివిజన్ లలో వీధి దీపాలు సక్రమం గా పనిచేసేలా చూడాల్సిన బాధ్యత ఎలక్ట్రికల్ సిబ్బందిదేనని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ స్పష్టం చేశారు. మంగళవారం నక్కల గుట్ట లోగల సర్కిల్ కార్యాలయం లో ఎలక్ట్రికల్ అధికారులు సిబ్బంది తో వీధి దీపాల నిర్వహణ పై ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ సిబ్బంది పని తీరు ను అడిగి తెలుసుకొని మాట్లాడుతూ ఒక్కో ఎలక్ట్రికల్ సిబ్బందికి ఎన్ని సిసిఎంఎస్ బాక్స్ లు కేటాయించారని వాటిలో ఎన్ని పని చేసే స్థితి లో ఉన్నాయని, ఎన్ని అచేతనం గా ఉన్నాయని సంబంధిత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీధి దీపాల గురించి డివిజన్ వారిగా సమీక్షించిన కమిషనర్ ఎన్ని లైట్ లు పని చేస్తున్నాయి, ఎన్ని పని చేయడం లేదు, ఎన్ని మరమ్మతులకు వెళ్ళాయి, సంబంధింత వివరాలను అడిగి తెలుసుకున్నారు. వీధి దీపాలు సక్రమం గా పని చేయడానికి మనకు అవసరమైన సామాగ్రి ఏమిటి తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ ల నుండి వీధి దీపాల గురించి ఫిర్యాదులు వస్తున్నాయని ఫీల్ స్థాయి లో సిబ్బంది అందుబాటులో ఉండాలని ,వీధి దీపాలు వెలిగేలా చూడాలని తెలిపారు. సూర్యోదయం కాగానే వీధి దీపాలు బంద్ చేయాలని, సూర్యాస్తమయం కాగానే వీధి దీపాలు వెలిగేలా చూడాలని అధికారులకు సూచించారు. క్షేత్ర స్థాయి సమస్యల పట్ల వేగం గా స్పందించి



వీధి దీపాలు వెలిగేలా చూడాలని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఈ సత్యనారాయణ , డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఈఈ లు రవికుమార్ ,మాధవి లత ,డిఈ కార్తీక్ రెడ్డి, ఏఈలు సరిత నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం

### వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య

రాయపర్తి, అక్టోబర్ 14(మేజర్ న్యూస్ సూర్య): ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అని వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య అన్నారు. మంగళవారం మండలంలోని మైలారం గ్రామంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసిపి నర్సయ్య మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో





ఉపయోగపడతాయని అన్నారు.సీసీ కెమెరాలు ఏర్పాటు తో గ్రామంలో ఎలాంటి అవాంచనీయ,అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా నివారించవచ్చని అన్నారు.నేరాలు జరిగినప్పుడు నేరస్థులకు శిక్ష పడటానికి సీసీ కెమెరాలు ఎంతోగానో ఉపయోగపడతాయని అన్నారు.దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకర విషయం అన్నారు. మైలారం గ్రామం లాగే మండలంలోని అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సీఐ కొంగ శ్రీనివాస రావు, ఎస్ఐ ముత్యం రాజేందర్, దాతలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## పంచాయతీ రికార్డులను పరిశీలించిన డిపిఓ

కాటారం, అక్టోబర్ 14, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలంలోని గంగారం గ్రామపంచాయతీ నీ డిపిఓ శ్రీలత తనిఖీ చేశారు. గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. కంపోస్ట్ ఎరువు తయారిని పరిశీలించారు. పల్లె ప్రగతి పనులను పరిశీలించిన అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. పారిశుద్ధ పనులు నిరంతరం చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

### కార్తీక మాస మహా రుద్రయాగానికి

### భారీ విరాళం అందచేసిన గందె సదానందం దంపతులు



పరకాల, అక్టోబర్ 14, మేజర్ న్యూస్, కార్తీక మాస మహా రుద్ర యాగానికి గందె సదానందం జగత్ లక్ష్మి దంపతులు మంగళవారం 51 వేల 116 రూపాయలు విరాళం కార్తీక మాస రుద్ర యాగ కన్వీనర్ గందె రవి చేతుల మీదుగా బ్రహ్మ శ్రీ కోమాళ్లపల్లి సంపత్ కుమార్ కు అందచేశారు. ఈ సందర్భంగా కార్తీయ మాస రుద్ర యాగ సమితి సభ్యులు, కుంకుమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్ రావు, ధర్మకర్త మండలి సభ్యులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి



రాయపర్తి, అక్టోబర్ 14(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని పానీష్ తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ లాలు నాయక్ భార్య బానోత్ కైక ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం ఆమె చిత్రపటానికి బి ఆర్ ఎస్ నాయకులు మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బానోతు కైక చిత్రపటానికి నివాళ్లు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జినుగు అనిమి రెడ్డి,రంగు కుమార్ గౌడ్,మాజి సర్పంచ్ భూక్యా భద్రు నాయక్,ఏలమంచి శ్రీనివాస్ రెడ్డి,చిన్నాల లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుండి ప్రజా నాయకులను ఎంపిక చేయడం

# కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం

### ఏఐసీసీ అబ్జర్వర్ దేబాసిస్ పట్నాయక్

మరిపెడ,అక్టోబర్ 14,మేజర్ న్యూస్ (సూర్య):ప్రజల నుండి ప్రజా నాయకులను ఎంపిక చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అని ఏఐసీసీ అబ్జర్వర్ దేబాసిస్ పట్నాయక్ అన్నారు.మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా, సంఘటన్ సృజన్ అభియాన్ – తెలంగాణ కార్యక్రమం మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని భార్గవ్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం టీపీసీసీ ఆదేశాల మేరకు ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోత్ రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ప్రజలలోనుండి ప్రజల నాయకత్వాన్ని ఎంపిక చేయడం ద్వారా పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆత్మలోని ఈ ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టేందుకు ఈ కార్యక్రమం కొనసాగుతోంద న్నారు.ఈ సమావేశంలో టీపీసీసీ అబ్జర్వర్లు ఎమ్మెల్యే శంకర్,ఎం.డి. అవేజ్, ఇందిరా అబ్జర్వర్లు మాట్లాడుతూ ప్రతి జిల్లాలో స్థానిక నాయకులతో నేరుగా మాట్లాడి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి ఆసక్తి గలవారి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని తెలిపారు. సేకరించిన అభిప్రాయాలను టీపీసీసీ మరియు ఏఐసీసీకి పంపించి, పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని మరింత బలపరుస్తామని అన్నారు. ఎమ్మెల్యే డా. రామచంద్రనాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల మనసులో ఉన్న నిజమైన ప్రజాస్వామ్యానికి ప్రతీక నాయకత్వం ప్రజల అభిప్రాయాలతో, అంగీకారంతో ఎంపిక అవ్వడం నిజమైన ప్రజాస్వామ్య లక్షణం. 'సంఘటన్ సృజన్ అభియాన్' కార్యక్రమం ద్వారా పార్టీని బలోపేతం చేసే దిశగా మనం ముందుకు వెళ్తున్నామ న్నారు.తరువాత దరఖాస్తు ఫారమ్‌లను విడుదల చేసి, ఏఐసీసీ మరియు టీపీసీసీ అబ్జర్వర్లకు అందజేశారు. అనంతరం జిల్లా స్థాయి నాయకులతో వ్యక్తిగతంగా (సీక్రెట్గా) అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించి, వారి అభిప్రాయాలను సేకరించి టీపీసీసీకి సమర్పించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి,జిల్లా నాయకులు యుగంధర్ రెడ్డి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, గణపురపు అంజయ్య, రఘువీరారెడ్డి, మండల మరియు పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.









## త్రితలయుక్త అష్టోత్తర శత స్తంభ మహాయాగ శాల నిర్మాణం



### పరిశీలించిన బ్రహ్మ శ్రీ కోమాళ్ల పల్లి సంపత్ కుమార్ శర్మ, మహా రుద్ర యాగ సమితి సభ్యులు

పరకాల, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ సూర్య: కార్తక రెండవ సోమవారం రోజున కార్తీక మాస మహా రుద్ర యాగ మహోత్సవానికి నిర్వహించడానికి త్రితలయుక్త అష్టోత్తర శత స్తంభ మహాయాగ శాల నిర్మాణము, అష్టోత్తర శత యాగ కుండములను ఆగమ శాస్త్ర నియమాలను అనుసరిస్తూ నిర్మిస్తున్న యాగ శాలను మంగళవారం బ్రహ్మ శ్రీ కోమాళ్ల పల్లి సంపత్ కుమార్ శర్మ తో కలిసి మహా రుద్ర యాగ సమితి సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రహ్మ శ్రీ కోమాళ్ల సంపత్ కుమార్ శర్మ వారికి వివరిస్తూ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కుంకుమేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్ రావు, మండలి సభ్యులు గోవింద సంధ్య, సత్యనారాయణ, ఆకుతోట రవి, మహా రుద్ర యాగ కమిటీ కన్వీనర్ గందె రవి, కో కన్వీనర్ ఆముదాల పల్లి అశోక్, అధ్యక్షులు ఎర్రం లక్ష్మణ్, ఆర్థిక కార్యదర్శి భద్రయ్య , సభ్యులు , భక్తులు పాల్గొన్నారు.



### మృతుల కుటుంబాలకు యువజన కాంగ్రెస్ నాయకుడు విజయ్ గౌడ్ చేయూత



జఫర్ గడ్, అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలో ఇటీవల మరణించిన నీలం రామచంద్రు, భాషబోయిన అంజయ్యల కుటుంబాలను రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి స్థానిక శాసన సభ్యులు కడియం శ్రీహరి ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పట్టపురి విజయ్ గౌడ్ గ మంగళవారం వారి కుటుంబాలను పరామర్శించి, తన వంతు సాయంగా బియ్యాన్ని అందజేశారు పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు తాటికాయల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుక్కల సారంగం, గ్రామ శాఖ అధ్యక్షుడు మంచాల అనిల్,టౌన్ అధ్యక్షుడు సత్యనారాయణ , మాజీ ఉప సర్పంచ్ నంచర్ల లత,యాదగిరి,మాజీ ఎంపిటీసీ ఇల్లందుల స్రవంతిమొగిలి,కన్నా సోమశేఖర్,కుల్లా రాజు,కాల్వ సారంగం, నర్సింగం తదితరులుఉన్నారు .

# డీసీసీ అధ్యక్షుడి ఎన్నికకు పారదర్శక ప్రక్రియ

## 6 నామినేషన్ల దాఖలు

## ఏఐసీసీ అబ్జర్వర్ జాన్సన్ అబ్రహాం



గోవిందరావుపేట అక్టోబర్ 14, మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడి ఎన్నిక కోసం అధిష్టానం చేపట్టిన సంఘటన్ సృజన్ అభియాన్ – తెలంగాణ కార్యక్రమం మంగళవారం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలోని పీఎస్ఆర్ గార్డెన్లో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐసీసీ అబ్జర్వర్ జాన్సన్ అబ్రహాం మాట్లాడుతూ, డీసీసీ అధ్యక్షుడి ఎన్నికను పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ–శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, ములుగు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ అధ్యక్షత వహించారు. జాన్సన్ అబ్రహాం మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలను గుర్తించి, కాంగ్రెస్ పార్టీ వారికి తగిన ప్రాధాన్యత ఇచ్చి బాధ్యతాయుతమైన పదవులు ఇవ్వనుంది అన్నారు. డీసీసీ అధ్యక్ష పదవికి ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. డీసీసీ ఎంపికలో ఎలాంటి లాబీయింగ్ లేకుండా పారదర్శకంగా వ్యవహరించనున్నామని ఆయన స్పష్టం చేశారు. ఎవరైనా పోటీలో నిలవవచ్చుని, కానీ అధిష్టానం నిర్ణయమే తుది నిర్ణయమని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ, మహిళా వర్గాలన్నిటికీ సమన్యా యం జరిగేలా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో పార్టీ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, బ్లాక్ మరియు అనుబంధ సంఘాల అభిప్రాయాలను సేకరిస్తామని చెప్పారు. నామినేషన్లు సమర్పించిన వారిలో ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లాడి రామ్ రెడ్డి, గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ఇర్స వడ్ల వెంకన్న, చిడం రామ్మోహన్ రావు, సూరపనేని నాగేశ్వర్ రావు లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ పరిశీలకులు సాగరికా రావు, నాగేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, జిల్లా కాంగ్రెస్ నాయకులు, బ్లాక్–మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



కాటారం, అక్టోబర్ 14, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలంలో మంగళవారం రోజున ఓడిపిలవంచ గ్రామానికి చెందిన ఇసునం లక్ష్మి పిడుగు పడి మరణించగ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ,ప్రకృతి వైపరీత్యాల వల్ల ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. బాధిత కుటుంబానికి అన్ని విధాల సహాయం అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు,అనంతరం పిడుగు పడి గాయపడిన గుమ్మలపల్లి గ్రామానికి చెందిన వారిని కలిసి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వేమూనూరి ప్రభాకర్ రెడ్డి, పంతకాని సమ్మయ్య, మాజీ సర్పంచ్ కోడి రవి కుమార్, చీమల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత




స్టేషన్ ఘనపూర్,అక్టోబర్14,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ సంవత్సరం నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు హాజరవుతున్న ఎనిమిది మంది ఎనిమిదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అలాగే మాదిరి ప్రశ్న పత్రాలను యూత్ ఫర్ సేవ సంస్థ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మేనేజర్ మెంగా అరవింద్ మంగళవారం అందజేశారు. గ్రామీణ ప్రాంతాలలో చదువు కుంటున్న పేద విద్యార్థుల కోసం జాతీయస్థాయి ఉపకార వేతనం ప్రతి సంవత్సరం అందిస్తున్న విషయం అందరికి విదితమే. ఈ సందర్భంగా పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఎక్కువ మంది విద్యార్థులకు సంస్థ తరపున స్టడీ మెటీరియల్ అందిస్తున్నట్లు అరవింద్ తెలిపారు. విద్యార్థులందరూ ఈ స్టడీ మెటీరియల్ ను పూర్తిస్థాయిలో ఉపయోగించి మంచి మార్కులతో స్కాలర్షిప్ పొందాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెనుమాటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్ర, లింగమూర్తి, డి.శ్రీనివాస్, రవీందర్, యం.శ్రీనివాస్, కృపమ్మ,ఎండి సలావుద్దీన్, పీడి గిరెడ్డి ప్రమోద్ రెడ్డి, సోమేశ్వరి, జగదీష్, రవి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పోషణ మాసోత్సవం



## సోమనపల్లి అంగన్వాడి సెంటర్లో అన్నప్రాసన ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజన




టేకుమట్ల అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని సోమనపల్లి గ్రామంలో అంగన్వాడీ టీచర్ డి తిరుమల, ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన పోషణ మాసోత్సవ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజన ముఖ్యఅతిథిగా హాజరై పిల్లలకు అన్నప్రాసన, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, అక్షరాభ్యాసం, హ్యాండ్ వాష్, ప్రోగ్రాం జరుపుకోవడం జరిగింది. అందులో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజన మాట్లాడుతూ చిరుధాన్యాలతో కూడిన ఆహార పదార్థాలు కిశోర బాలికలు, చిన్నపిల్లలు, బాలింతలు, గర్భిణీలు పౌష్టికాహారం గా తీసుకోవాలని, వాటి వల్ల ఆరోగ్యంగా పెరుగుతారని, ఆకుకూరలు,



పండ్లు, పాలు, పోషకాహారాలు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకో వాలని, ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, త్రాగే నీరు, వ్యాధి నిరోధక టీకాలు సమానంగా వేసుకోవాలని, ప్లాస్టిక్ వాడకాన్ని సంపూర్ణంగా నిషేధించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజన పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ డి తిరుమల, ఆయా గ్రామాల్లో అంగన్వాడీ టీచర్లు ఆశ కార్యకర్తలు గర్భిణీలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పట్టాను అందుకున్న ఎడెల్లి కావ్య




స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 14,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన ఎడెల్లి ఐలయ్య అన్నపూర్ణ దంపతుల కుమార్తె ఎడెల్లి కావ్య ఫార్మసీ, ఫార్మకోగ్నోసి డిపార్ట్మెంట్ నందు డాక్టరేట్ పట్టాను అక్టోబర్ 13 న ఇండియా రోడ్డు రవాణా, రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ చేతుల మీదిగా చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో అందుకోవడం జరిగింది.ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించి తల్లిదండ్రుల కలని నెరవేర్చిన కావ్యను గ్రామస్తుల అభినందించారు. తన తల్లిదండ్రుల మద్దతుతో కష్టపడి చదివి డాక్టరేట్ పట్టా పొందడం తనకెంతో గర్వకారణమని కావ్య తెలిపారు.




## 108 అంబులెన్స్ ను తనిఖీ చేసిన ప్రోగ్రాం మేనేజర్ నసీరుద్దీన్



మల్హార్,అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య : మల్హర్ రావు మండలంలోని తాడిచెర్ల పిహెచ్ సి కేంద్రంలో ఉన్న అత్యవసర 108 అంబులెన్స్ వాహనాన్ని 108 ప్రోగ్రాం మేనేజర్ నసీరూధిన్, 108 జిల్లా అధికారి రాజు నాయక్ తో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. అందులో ఉన్నటువంటి మందులు, మెడికల్ ఎక్విప్మెంట్స్ చెక్ చేసి వర్కింగ్ కండిషన్, రికారడ్స్ పరిశీలించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. గత మూడు నెలలకు సంబందించిన 108 అం బులెన్స్ పనితీరుపై సిబ్బందితో చర్చించారు. ఎప్పటికప్పుడు మెడిసిన్స్ అప్డేట్ చేసుకుంటూ మండల ప్రజలకు అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈ సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవ లసిన జాగ్రత్తలపై వివరించారు. తాడిచర్ల పిహెచ్ సి వైద్యధికారి డాక్టర్ వినయ్ కుమార్ తో కలిసి 108 అందజేస్తున్న సేవల గురించి తెలుసు కోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఈఎమ్.టి జి మహేష్, మరియు పైలెట్ పైడాకుల సంపత్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకున్ని పరమార్షించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



మల్హార్, అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ వార్డు సభ్యులు అప్పాల కొమురయ్య కు ఇటివల వెన్నెముక శస్త్రచికిత్స జరుగగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మంగళవారం పరమార్షించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ పగడాల ధనలక్ష్మి నారయణ, మాజీ ఉప సర్పంచ్ బుడిగె వెంకటేష్, మాజీ వార్డు సభ్యులు కొమ్మెర లక్ష్మణ్, మడుపోజు వెంకటచారీ, నాయకులు కాటం సత్యనారాయణ, పగడాల పెద్ద లింగయ్య, నౌళ్ళ సంపత్ బడితేల వెంకటస్వామి, కౌటం రవి, సతీష్,పగడాల రాము, బడితల కార్తీక్, ప్రశాంత్, చంద్రశేఖర్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## భార్యపై భర్త విచక్షణ రహితంగా దాడి



కాటారం, అక్టోబర్ 14, మేజర్ సూర్య న్యూస్: భార్యపై భర్త విచక్షణ రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరచిన ఘటన కాటారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది .ఈ ఘటన సోమవారం జరుగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రధాన రహదారి వెంట ఉన్నటువంటి షాపు యజమాని తన భార్యను మారనాయుధంతో తలపై తీవ్రంగా దాడి చేయగా తలకు తీవ్ర రక్తస్రావమై సుమారు 20 కుట్లు పడ్డట్లు తెలిసింది. కాగా సదరు బాధితురాలి గాయాలతో తీసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కాగా అత్యంత భయంకరంగా ఆమెకు అయిన గాయాలు ఉండడం కలకలం రేపింది. ఈ దాడికి సంబంధించి పోలీసులను వివరణ వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ



## - ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్

దంతాలపల్లి,అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలం రామానుజపురం గ్రామ మాజీ సర్పంచ్ ఓలాద్రి రమేష్ రెడ్డి తండ్రి ఓలాద్రి సత్తిరెడ్డి ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా మంగళవారం ఆయన దశదిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ పాల్గొన్నారు. సత్తిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మండల కేంద్ర శివారు రామోజీ తండాలో జాటోత్ చింటూ అనారోగ్యంతో సోమవారం మృతి చెందగా మృతుని కుటుంబాన్ని పరామర్శించి,మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి,ఆర్థిక సాయం చేశారు. వారి వెంట తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు బట్టు నాయక్, లింగారెడ్డి,నెమ్మది యాకయ్య,రామ్ రెడ్డి,మల్లం శ్రీనివాస్,రమేష్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంపేట సురేష్ గౌడ్,యాకయ్య, లక్ష్మయ్య,సోమయ్య తదితరులు ఉన్నారు.







# లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తికి సేవా ప్రతిభ అవార్డు



పాలకుర్తి అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) : లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 ఎఫ్ మొదటి త్రైమాసిక అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా ఆదివారం వరంగల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమములో లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి కి సేవా ప్రతిభ అవార్డు దక్కింది. ఈ అవార్డుని క్లబ్ అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్ లయన్స్ క్లబ్ 320ఎఫ్ గవర్నర్ కె.చంద్రశేఖర్ ఆర్య చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ క్లబ్ సభ్యులు ఇంకా సమాజనికి ఎక్కువ సేవ చేయాలని,గత 3 నెలల కాలంలో 320ఎఫ్ లో ఉన్న క్లబ్బులు అన్ని కలిపి 2 లక్షల ప్రజలకు సహాయం చేసినట్లు తెలిపారు. ఉత్తమ సేవ చేసిన క్లబ్ లకి అవార్డులు ప్రధానం చేయగా లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి కి సర్వీస్ ఎక్సలెన్స్ అవార్డు ప్రధానం చేశారు. ఈ సమావేశంలో పిడిజి లయన్ వెంకట్ రెడ్డి, లయన్ సుధాకర్ రెడ్డి, లయన్ హరికిషన్ రెడ్డి, రీజినల్ చైర్మన్ చంద్రగిరి శ్రీనివాస్, ఫస్ట్ రీజియన్ చైర్మన్ టౌటం అశోక్ కుమార్, జోన్ చైర్మన్ శీల చంద్రశేఖర్,పాలకుర్తి లయన్స్ క్లబ్ నాయకులు దేవసాని కృపాకర్, పబ్బ సంతోష్, అల్లాడి వెంకటేశ్వర్లు, గజ్జి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదువులో ముందుకు సాగాలి

### - మండల ప్రత్యేక అధికారి మరియన్న

### - మండలంలోని పాఠశాలలను హాస్టల్లలో ఆకస్మిక తనిఖీ





నెల్లికుదురు అక్టోబర్ 14 మేజర్ న్యూస్(సూర్య) విద్యార్థులు ఆత్మవిశ్వాసంతోచదువులో ముందుకు సాగాలనిమండల ప్రత్యేక అధికారిజిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమశాఖ అధికారి జీలుగు మరియన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోనికస్తూర్బా గాంధీ బాలికలపాఠశాల,తెలంగాణఆదర్శ పాఠశాల, హాస్టల్,షెడ్యూల్డ్ కులాలహాస్టలనుమండల ప్రత్యేక అధికారి మరియన్న ఆకస్మికంగా సందర్శించారు. అనంతరంఆయన మాట్లాడుతూవిద్యార్థులకువిద్య, వసతి,సదుపాయాలు పరిశీలించామని అన్నారు. విద్యార్థులు మానసిక ఆరోగ్యం కొరకు క్రీడలు వ్యాయామంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలోపరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని,చలికాలంలో వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా నీటి పరిశుభ్రత పాటించాలని,నీరు నిల్వ లేకుండాచూసుకోవాలని,మీరు నిల్వ ఉంటేదోమల బెడదఎక్కువై డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి వైరల్ జ్వరాలు రాకుండాతగు చర్యలు పాటించాలని సూచించారు.

# క్యాట్ ఫలితాల్లో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థుల ప్రతిభ

హన్మకొండ: అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండలోని నక్కలగుట్టలో గల శ్రీ చైతన్య పాఠశాల హనుమకొండ- 1 బ్రాంచి విద్యార్థులు క్యాట్ ఫలితాల్లో అద్భుతమైన ఫలితాలు సాధించారు. గత సెప్టెంబర్ నెలలో జరిగిన క్యాట్ (నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్) పరీక్షల్లో హనుమకొండ-1 బ్రాంచ్ నుండి మొత్తం 380 విద్యార్థులు క్యాట్ లెవెల్-1 పరీక్ష రాయగా అందులో నుండి 73 విద్యార్థులు క్యాట్ లెవెల్ 2 కు సెలెక్ట్ అయ్యారు. చాట్ పరీక్షలో 28, మ్యాట్ పరీక్షలో 20, ప్యాట్ పరీక్షలో 25 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రిన్సిపల్ సీమ విద్యార్థులను అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎలాంటి పోటీ పరీక్షలోనైనా శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ముందుంటారని అనడానికి ఈ ఫలితాలే నిదర్శనమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధిస్తారని, సాధించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీ.జీ.ఎం. చేతన్, జోనల్ కోఆర్డినేటర్ జి.శివ, కోటేశ్వరరావు, స్కూల్ ప్రిన్సిపాల్ సీమ, డీన్ సుప్రియ పాఠశాల ఇన్చార్జి మధుకర్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

- నూతన రైతులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన
- వరికి బదులుగా ఆయిల్ పామ్ సాగు చేయాలి
- వరికి బదులుగా కూరగాయలు సాగు చేయాలి
- జిల్లాలో రోజు రోజుకు పెరుగుతున్న విస్తీర్ణం
- మునగలో అంతర పంటగా టమాటా సాగు చేయాలి
- జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న



దంతాలపల్లి,అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు వస్తాయని,బోర్లు, బావులు కింద ఆయిల్ పామ్, ఉద్యాన, మల్బరీ, కూరగాయలు, మునగ వంటి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు వలన ఎకరానికి లక్షన్నర ఆదాయం వస్తుందని జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న అన్నారు.మంగళవారం దంతాలపల్లి మండలంలో పలు గ్రామాలు సందర్శించి రైతులకు పంట మార్పిడి ద్వారా ఆయిల్ పామ్ సాగు చేయాలని మేలైన యాజమాన్య పద్దతులను తెలిపినారు. ప్రభుత్వం కల్పించే ఎకరానికి మొక్కలు, బిందు సేద్యం, యాజమాన్యం,అంతర పంటలకు యాభై వేలు రాయితీ పొంది ఆయిల్ పామ్ తోటలు నాటాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రో ట్రే లో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి మానస, ఉద్యాన విస్తరణ అధికారి విజయపాల్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.







# కొర్రమీను చాపల మృత్యువాత

-చాపల పెంపకం దారులకు తీవ్ర నష్టం
-చాపలు అమ్మే దశలో ఇలా కావడం ఆశ్చర్యకరం
- ప్రభుత్వమే ఆదుకోవాలని ఉత్పత్తిదారులు వేడుకోలు

పెద్దవంగర అక్టోబర్ 14 (సూర్యా న్యూస్) : పెద్దవంగర మండలంలోని వివిధ గ్రామాలలో రైతులు తమ వ్యవసాయ పొలాల వద్ద చాపలను పెంచుతున్నారు. పెద్దవంగరకు చెందిన ఎడవెల్లి మధు, రమేష్, శ్రీను, కృష్ణ మరియు బొత్తల తండాకు చెందిన గుబులోత్ సోమన్న, జాటోత్ బాలాజీ, యాకన్న, రాజన్న అనే రైతులు వ్యవసాయ పొలాల వద్ద చిన్న చిన్న కుంటలు తీసి కుర్రమీను చాపలను పెంచుతున్నారు. కాగా సోమవారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి కుంటల్లో ఉన్నటువంటి చేపలన్ని చనిపోయి మంగళవారం నీటిపై తేలాయి. ఇది చూసిన రైతులు విస్మయానికి గురయ్యారు. ఈ కారణం చేత చాపలు చనిపోయాయే అర్థం కాకపోవడంతో ఆవేదనకు గురై వర్షం వల్లనే చనిపోయాయా, ఎవరైనా విషం కలిపారా లేక చాపలకు ఏదైనా జబ్బు వచ్చిందా,అనేది తెలియాల్సి ఉందని చాప పిల్లలు ఎదిగి అమ్మే దశలో ఉన్నాయని, అలాంటి చాపలు చనిపోవడం వలన లక్షల్లో నష్టం వాటిల్లుతుందని వాపోతున్నారు. చాపలను, నీటిని వైద్య పరీక్షల కోసం పంపిస్తామని, పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని ప్రభుత్వమే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.





# ఎస్సీ బాలుర వసతి గృహం తనిఖీ

- మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి
- ఎంపీడీవో విజయ







దంతాలపల్లి,అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం గ్రామంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని మంగళవారం ఎంపీడీవో విజయ అకస్మికంగా తనిఖీ చేశారు.వసతి గృహంలో ఉన్న వంటగది,వంట సరుకులు స్టోర్ రూమ్,డార్మెటరీ రూమ్ లను పరిశీలించారు. వంట సరుకులు నాణ్యత, విద్యార్థులు భోజనం చేసే హాలును పరిశీలించి వంట చేసే నిర్వాహకులకు తగు సూచనలు ఇచ్చారు.నాణ్యత లేని సరుకులు వంటకు ఉపయోగించొద్దని,నూతన మెనూ ప్రకారమే భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను, వంట చేసే నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహం చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉండేటట్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీఓ అఫ్సర్ పాషా, పంచాయతీ కార్యదర్శి కోడిపిగంటి వెంకన్న,వార్డెన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి

-మండల పశువైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్



పెద్దవంగర అక్టోబర్ 14 (సూర్య న్యూస్) : అన్ని రకాల పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పనిసరిగా వేయించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ పశు వులన్నింటికీ గాలికుంటు వ్యాధి అంటువ్యాధుల సంభవిస్తుందని,ఈ వ్యాధి ఎక్కువగా మార్చి, ఏప్రిల్, ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో పశువులకు సోకడం వలన పశువులలో ఉత్పాదక శక్తి, పునరుత్పాదక సామర్థ్యం తగ్గిపోయి మృత్యువాత చెందుతాయన్నారు. కాబట్టి ఈ యొక్క వ్యాధి బారిన పశువులు పడకుండా ఉండడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేయించడం జరుగుతుంది. జాతీయస్థాయిలో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమం నెలరోజులపాటు జరుగుతుందని, అందులో భాగంగా మన పెద్దవంగర మండలంలో అక్టోబర్ 15 నుండి 20వ తారీకు వరకు మండలంలోని అన్ని గ్రామాలలో అన్ని రకాల పశు వులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేయబడతాయని మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. కావున రైతులు తప్పకుండా ఈ యొక్క గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను పశువులన్నింటికీ వేయించుకోవాలని, ఈ యొక్క అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని సూచించారు.

# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో స్థానం

## సాధించిన ఆసియాను అభినందించిన ప్రిన్సిపల్





కాజీపేట అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) వరల్డ్ కరాటే మాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెన్నైలో జరిగిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ అఫీషియల్ అటెండ్ లో 20 రాష్ట్రాల నుండి సుమారుగా 3,000 మంది క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొనగా, అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన ఆసియా తెలంగాణ రాష్ట్రంలోని హన్మకొండ జిల్లా కాజీపేట మండలంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజీలో విద్యను అభ్యసిస్తున్నారు. చెన్నైలో జరిగిన కరాటే పోటీలలో గెలిచి, గిన్నీస్ బుక్ లో రికార్డు సాధించిన ఆసియా ను కళాశాల ప్రిన్సిపల్ నీరజారెడ్డి విద్యార్థుల సమక్షంలో బ్లాక్ బెల్ట్ ను అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నీరజా రెడ్డి మాట్లాడుతూ చదువుతోపాటు బాలికలకు ఆత్మ రక్షణకు సెల్ఫ్ డిఫెన్స్ లాంటి క్రీడలు ఎంతో అవసరమని. అలాగే, చెన్నైలో సుమారు 5 గంటల పాటు కొనసాగిన స్పారింగ్ లో లైవ్ అటెంటూ కార్యక్రమంలో పంచులు, కిక్కులతో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం మా విద్యార్థి కి దక్కించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ నీరజారెడ్డి, కోఆర్డినేటర్ చైతన్య, నజ్మా, రాధిక, స్రవంతి, మాధురి, సమోర అఫ్జల్, జీవనజ్యోతి, స్కూల్ కోఆర్డినేటర్ ఆసియా, పర్వీన్, అయిషా, ఫాతిమా, కళావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాగృతి యూత్ అధ్యక్షులుగా సంగెం హర్షిత్




డోర్నకల్ అక్టోబర్14: మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ జాగృతి యూత్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షునిగా సంగెం హర్షిత్ నియామకం జరిగింది. డోర్నకల్ నియోజకవర్గానికి చెందిన సంగెం హర్షిత్ తెలంగాణ జాగృతిలో మొదటి నుండి అధ్యక్షురాలు కవిత వెంటే ఉన్నారు మహబూబాబాద్ జిల్లా తెలంగాణజాగృతి యూత్ పెడరేషన్ అధ్యక్ష నియామక పత్రాన్ని కవిత హైదరాబాద్ లో సంగెం హర్షిత్ కు అందజేసి, ఆశీస్సులు అందజేశారు తన నియామకానికి సహకరించిన జాగృతి నేతలకు ధన్యవాదాలు తెలిపారు.తనపై నమ్మకంతో సంస్థ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తనని తెలిపారు.

## నగర కమిషనర్‌ను కలిసిన సయ్యద్ రజాలి



కాజీపేట అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) రానున్న దీపావళి పండుగ రోజున హిందువులు వారి పూర్వీకుల సమాధుల వద్దకు భారీగా చేరుకుని పితృ దేవతలకు వివిధ అన్ని రకాల వంటకాలు సమర్పించి, భక్తిశ్రద్ధలతో సమాధుల పండుగను నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా నగర వీధులు ముఖ్యంగా హిందూ స్మశాన వాటిక లో స్మశానాలు, ఖాళీ స్థలాలపై పెరిగిన పిచ్చి చెట్లను మున్సిపాలిటీ సిబ్బంది ద్వారా తొలగించి విద్యుత్ దీపాలతో ముస్తాబు చేయాలని, అదేవిధంగా ఆల్‌సోల్స్ డే సందర్భంగా క్రిస్టియన్ స్మశాన వాటికలో కూడా శుభ్రపరచాలని వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్‌కి వినతిపత్రం సమర్పించిన 63 వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి.

## డాక్టర్ భాస్కర్ పవార్ కి ఇంక్రెడిబుల్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు




కొడకండ్ల అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): కొడకండ్ల మండలంలోని పెద్దబాయి తండ గ్రామపంచాయతీకి చెందిన డాక్టర్ వాంకుడోత్ భాస్కర్ పవార్ కు ఇంక్రిడిబుల్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ కు ఎంపిక కావడం జరిగిందని ఐఐబిఆర్ నుండి పిలుపు వచ్చినట్లు డాక్టర్ భాస్కర్ పవార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం డాక్టర్ భాస్కర్ పవార్ నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ గాను ఆర్ఎస్ఐఆర్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తున్నారు. గత 20 సంవత్సరాల నుండి వివిధ రంగాలలో చేస్తునటువంటి సామజిక సేవ కార్యమాలు, ప్రచారాలు, అవగాహన సదస్సులు, మల్టీ వరల్డ్ రికార్డుగా పేరొందారు. వివిధ స్వచ్ఛంద సేవ సంస్థలలో పని చేస్తూ కన్స్యూమర్ రైట్స్, నిస్సహాయులకు, వయోవృద్ధులకు కనీస అవసరాలు తీర్చేవారు. అలాగే వరల్డ్ రికార్డ్స్ తో పాటు దాదాపు వివిధ కార్యక్రమంలో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు దాదాపుగా రెండు వందలకు పైగా పొందారు. అలాగే ఆర్టిఐ కార్యకర్తగా నిత్యం సమాజ సేవలో తరిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు. కన్స్యూమర్ కమిషన్ ద్వారా సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో వినియోగదరులకు చట్టపరమైన ఉన్న హక్కుల పట్ల అవగాహన లేక అనేక మంది నష్టపోతున్నారు. అటువంటి వారి పక్ష్యాన ఉండి న్యాయం చేకూరెలా పోరాడుతున్నానని అన్నారు. కాలం మారుతున్నకొద్ది డిజిటల్ లావాదేవీలు, ఆన్లైన్ ట్రాన్సక్షన్స్, టెలీమార్కెటింగ్, సైబర్ మోసాలు, నాణ్యత లేని వస్తువులు అమ్మకాలు వల్ల చట్టపరమైన హక్కులు తెలియక చాలా మంది నష్టపోతున్నారు. అదే విధంగా మార్షల్ అర్ట్స్, మల్టీ వరల్డ్ రికార్డ్ గా పేరొందుతూ దేశ, విదేశాలలో కూడా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. పలు సేవ సంస్థలలో పని చేస్తూన్నారు.

## స్కూల్ యజమానికి క్షమాపణ



బచ్చన్నపేట అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) యస్. యఫ్.ఐ కార్యదర్శి అని చెప్పుకుని తిరిగే దండుగుల మురళీకృష్ణను వాణి హై స్కూల్ తల్లిదండ్రులు మంగళవారము సీ పి యం కార్యాలయములో నిలదీశారు. ఆదివారము మద్యము సేవించి నలుగురు యువకులతో అనుమతి లేకుండా వాణి స్కూల్ లోకి ప్రవేశించి చదువుకుంటున్న విద్యార్థులను మరియు ఉపాధ్యాయురాలిని బెదిరిస్తూ ఫోటోలు మరియు వీడియో తీయటం జరిగింది. దీనితో అమ్మాయులు మరియ ఉపాధ్యాయు రాలు భయభ్రాంతులకు లోనయ్యారు, తల్లిదండ్రుల కోరిక మేరకు పాఠశాల యాజమాన్యం ఆదివారము పరీక్షలు సమీపిస్తున్నందున 10 వ తరగతి విద్యార్థులను చదివిపిస్తున్న సయమంలో దండుగుల మురళీకృష్ణ స్కూల్ లోకి వెళ్లి అమ్మాయిల ఫోటోలు తీయటం తల్లిదండ్రులకు కోపాన్నితెప్పించింది. గతములో కూడా ఎన్నో సార్లు ఇలా పాఠశాల కు వచ్చి పిల్లల ముందు దురుసుగా ప్రవర్తించాడు. సంఘం పట్ల అవగాహన మరియు చదువుకున్న వారికి సంఘ బాధ్యతలు ఇస్తే బాగుంటుందని మాతృ సంస్థ అయిన సి పి యం పార్టీ మండల కార్యదర్శి బెల్లం కొండ వెంకటేష్ కు తల్లిదండ్రులు తెలిపారు. తల్లిదండ్రులు బెల్లంకొండ వెంకటేష్ సమక్షంలో దండుగుల మురళీకృష్ణను నిలదీయగా, అతను ఎప్పుడు ఇలాంటి పొరపాటు చేయనని క్షమాపణ చెప్పడం జరిగింది, ఇలాంటి సంఘటన పునరావృతం అయితే తల్లిదండ్రులుగా మేమే పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసి చట్టపరమైన చర్య తీసుకుంటామని తల్లి దండ్రులు మురళీకృష్ణను హెచ్చరించారు. దాదాపు 50 మంది తల్లిదండ్రులు ఇతనిని మందలించారు, తల్లిదండ్రులు, ఎండి ఖలీల్, దిడిగా రమేష్, గుంటుపల్లి పరమేశ్వర్, సిరుముల్లా శ్రీరామ్, ఎడ్ల సత్తిరెడ్డి మమత, నర్సింహ చారి, సిరికూరి శ్రీనివాస్, గంగబోయిన సమ్మయ్య, బాషెట్టి వేణు, కామిడి శ్రీనివాస్ రెడ్డి. ఇంకా చాలామంది తల్లిదండ్రులు ఉన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ సుమలత మాట్లాడుతూ యస్.యఫ్.ఐ సంఘమంటే మాకు చాలా గౌరవమని విద్యార్థి అభ్యున్నతి కొరకు పోరాడే సంఘమని ఇలాంటి సంఘానికి విద్యార్థులకు సేవచేసే నాయకుడు ఉండాలి కానీ ఇలాంటి వ్యక్తుల వలన సంఘం పట్ల గౌరవం తగ్గుతుందని, సంఘం చేసే అన్ని కార్యక్రమాలకు ఎంతో సహకరించానని తెలిపారు, వ్యక్తిగత స్వార్థం కొరకు పనిచేసేవారు నాయకుడు కాలేరు అని తెలిపారు. పేపర్లో పేరు కొరకు విద్యార్థులకు తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్న ఇలాంటి పాఠశాలను పేపరుకు ఎక్కించి బద్నాం చేయడం సరికాదని అన్నారు.

## ఆశావర్కర్లకు సన్మానం



లింగాలఘనపూర్ అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య : లింగాలఘనపురం మండలం నెల్లుట్ల దగ్గర ఇటీవల లింగాలఘణపురం గ్రామానికి చెందిన మహిళకు పురిటి నొప్పులు అధికంగా రావడంతో నెల్లుట్ల గ్రామంలో ఆశ వర్కర్లు డెలివరీ చేసి తల్లి బిడ్డల్ని సురక్షితంగా కాపాడడం జరిగింది.అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో ఆశ వర్కర్లు తమ సమస్ఫూర్తిని ప్రదర్శిస్తూ ఆటోలోనే డెలివరీ చేయడం జరిగింది.సమయానికి స్పందించి తల్లి బిడ్డకు ప్రాణం పోసిన తుడిగొండ సరస్వతి, నల్ల సుగుణ, నర్సింగ పద్మ, జెగ్గం ఉమా, చిటూరి అరుణ,కొంద్ర పుష్ప, నర్సింగ రజిత,మనోహర ఆశా వర్కర్లను నెల్లుట్ల యువకులు ఘనంగా సన్మానించారు. అనంతరం నెల్లుట్ల యువకులు నల్ల రాహుల్ మాట్లాడుతూ నెల్లుట్ల గ్రామ ఆశవర్కర్లు ప్రాణం నిలపడమే కాదు మిగతా ఉద్యోగులకు ఒక స్ఫూర్తి నింపారని,నెల్లుట్ల గ్రామానికి మంచి పేరు తెచ్చారని అభినందించారు. రాబోయే రోజుల్లో కూడా ఉద్యోగులు జీతం కోసం కాకుండా ఉద్యోగంలో జీవితం పెట్టి పని చేయాలని తెలిపారు.. ఈ సన్మాన కార్యక్రమంలో నల్ల విల్సన్,చిటూరి అమృత్, నల్ల కమలాకర్ దామరపుల్ల లక్ష్మన్, నల్ల దిలీప్, కర్ణ పాల్గొన్నారు.

# రైల్ వికాస్ నిగాం లిమిటెడ్ జనరల్ మేనేజర్‌ని కలిసిన కాజీపేట జేఏసీ



కాజీపేట నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో రైల్ వికాస్ నిఘం లిమిటెడ్ (ఆర్ వి ఎన్ ఎల్) జనరల్ మేనేజర్ ఆనంద్ చెక్కిళ్ళ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇంచార్జ్ సికింద్రాబాద్లోని లేఖా భవన్ లోని ప్రధాన కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రైల్వే జేఏసీ బృందం మాట్లాడుతూ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ (ఆర్ యు యం) నిర్మాణ దశలో ఉండగానే కొంతమంది గుర్తు తెలియని దళారులు కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో అనేక కేటగిరి లో ఉద్యోగ నియామకాలు ఇప్పిస్తామని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఆశను కల్పించి వారి వద్ద నుండి లక్షల రూపాయలు వసూలు చేస్తూ మోసం చేస్తున్నారని, తెలంగాణ రైల్వే జేఏసీ దృష్టికి తెలిసిన వెంటనే ఈ విషయాన్ని కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఆర్ఎంయు ఇన్చార్జ్ అయిన ఆర్.వి.ఎన్.ఎల్ జనరల్ మేనేజర్ ఆనంద్ చెక్కిళ్ల దృష్టికి తీసుకువెళ్లి ఒక వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయంలో వారితో చర్చించగా వారు తెలియజేసిన విషయం ఏమనగా.. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ (ఆర్ఎంయు) నిర్మాణం జరుగుతున్న ముఖ ద్వారం దగ్గర తెలంగాణ రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత యువకులు మోసపోకుండా ఉండడం కోసం దళారులకు డబ్బులు ఇవ్వకుండా రైల్వే ఉద్యోగాలు రైల్వే సంస్థ ద్వారా పోటీ పరీక్షలు నిర్వహించి ఉద్యోగ నియామకాలు జరుగుతాయని, ఒక బోర్డు ఏర్పాటు చేయమని చెప్పడం జరిగింది. భారత రైల్వే సంస్థలు దళారుల ద్వారా ఏజెంట్ల ద్వారా సంఘాల పట్ల ప్రైవేట్ సంస్థల పట్ల ఉద్యోగ నియామకాలు జరగవని, భారత రైల్వే ఉద్యోగ నోటిఫికేషన్లు జారీచేసిన ఆర్ఆర్బీ, ఆర్ఆర్సి ద్వారానే సరైన పోటీ పరీక్షలు నిర్వహించి ఉద్యోగ నియామకాలు జరుగుతాయి. కాబట్టి, నిరుద్యోగ యువత యువకులు మోసపోకుండా అరికట్టి అవసరమైతే రైల్వే జేఏసీ వారు స్వచ్ఛంద సంస్థల ద్వారా కోచింగ్ సెంటర్లు నిర్మాణం చేయించి ఉచిత గా కోచింగ్ లు ఇచ్చి, తద్వారా నిరుద్యోగ యువత యువకులకు ట్రైనింగ్ ఇచ్చి రైల్వే ఉద్యోగాలకు పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యే విధంగా రైల్వే జేఏసీ వారు తోడ్పడాలని జనరల్ మేనేజర్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, జెఎసి చైర్మన్ కొండ్ర నరసింహారావు, కో కన్వీనర్ జి భాస్కర్, ఎం రాజయ్య, వైస్ చైర్మన్ జిట్టా రాజలింగం, సామాజికవేత్త శిరుమళ్ల రమేష్ పాల్గొన్నారు.

# తెలంగాణలో టీడీపీ పోటీ చేయకపోవడం వల్లే రాజీనామా



**- గోనె మధుకర్**

ఆత్మకూరు అక్టోబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలంలో గత 15 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో సేవలందించిన మండల అధ్యక్షుడు గోనె మధుకర్ తన పదవికి మరియు పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణలో టీడీపీ పోటీ చేయకపోవడం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. "తెలుగుదేశం పార్టీ కోసం గత పదిహేను ఏళ్లుగా నిస్వార్థంగా పని చేశాను. మండలంలోని అన్ని గ్రామాల్లో అనేక కార్యక్రమాలు నిర్వహించాం. కానీ ఇప్పుడు పార్టీ పోటీ చేయకపోవడం వల్ల నేను ఆత్మకూరు మండల టీడీపీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నాను. పార్టీకి కూడా వీడ్కోలు పలుకుతున్నాను," అని గోనె మధుకర్ తెలిపారు. త్వరలో తన భవిష్యత్ కార్యాచరణను మీడియా సమక్షంలో ప్రకటిస్తానని తెలిపారు.

# బిసిలను అణిచివేసేందుకే అగ్రవర్ణ కులాల కుట్రలు

## - జనాభాలో 60 శాతం బిసిలు ఉన్నా 42శాతం రిజర్వేషన్ల పై ఎందుకు ఈ కుట్రలు
## - బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



చెన్నారావుపేట అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య చెన్నారావుపేట మండల కేంద్రంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరై మండలంలోని బీసీ నాయకులతో పెద్ద ఎత్తున ప్రధాన రహదారిపై రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా హైకోర్టులో అగ్రకుల రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు కావాలని హైకోర్టులో పిటిషన్ వేసి బీసీల రిజర్వేషన్లను కుట్రపూరితంగా ఆపడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్టంలో 60 శాతానికి పైగా ఉన్న బిసిలను79 ఏళ్లుగా అణిచివేతకు గురి చేస్తూ విద్య వైద్య ఉద్యోగం ఉపాధి రంగాలతో పాటు రాజకీయ రంగంలో జనాభా దామాషా ప్రకారం వనరులు రాకుండా రాజకీయ అధికారం లేకుండా స్వతంత్ర భారత దేశంలో అణిచివేసేందుకు కొనసాగుతున్న కుట్రలో భాగమే అని అన్నారు. బీసీ సంఘాల పోరాటాల ఫలితంగానే 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునే సమయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు చూస్తే బీసీ రిజర్వేషన్ల పై జి ఓ ఇచ్చింది రెడ్డి ప్రభుత్వం అడ్డుకుంటుంది రెడ్డి కులాలు రెడ్డి జాగృతి అనేది స్పష్టంగా అర్థం అవుతుందని ఇప్పటికైనా బీసీలు ఆలోచన చేయాలని కోరారు. ఈ అగ్రవర్ణ ఆధిపత్య కులాల దాడి బీసీల ఆత్మగౌరవం పై కొనసాగుతున్న దాడి అని డ్యాగల శ్రీనివాస్ మండి పడ్డారు. బిసి రిజర్వేషన్ 42శాతం బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్ లో చేర్చితేనె రక్షణ ఉంటుందని తెలిసిన ఈ దోపిడీ అగ్రవర్ణ పాలక ప్రతిపక్ష పార్టీల కుట్రల ఫలితమే హైకోర్టు స్టే అని అందుకే రాబోయే రోజుల్లో బీసీ సమాజం ఈ అగ్రవర్ణ పార్టీల కుట్రలను తిప్పికొట్టే విధంగా మార్పు చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, జిల్లా కార్యదర్శులు సంగెం రమేష్, మేరుగు శంకర్ లింగం, మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, ఉపాధ్యక్షుడు ముత్యం చేరాలు, మండల నాయకులు బుర్ర సుదర్శన్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమ నరేందర్, మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, గ్రామ అధ్యక్షుడు తాళ్ళపెల్లి నర్సయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు కుండె కుమారస్వామి కురుమ, గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మీ, ప్రధాన కార్యదర్శి కారుపోతుల శ్రీదేవి, పాపయ్యపేట గ్రామ అధ్యక్షుడు సాయికృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి కందాల వెంకటేశ్వర్లు, కోశాధికారి సంతోష్ గౌడ్, చిట్టె శ్రీనివాస్, మొర్రి కట్టయ్య, కొత్తపల్లి బోస్ పాల్గొన్నారు.



# మంత్రి కొండా సురేఖను కలిసిన అర్చక ఉద్యోగులు



పాలకుర్తి అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుండి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖలో అడిషనల్ కేడర్ స్ట్రెంత్ సాంక్షన్ లేక పరిపాలన చాలా ఇబ్బందిగా మారిందని తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగుల సంఘం జేఏసీ కన్వీనర్ దేవగిరి రమేష్ శర్మ అన్నారు. మంగళవారం హన్మకొండ లో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను అర్చక ఉద్యోగులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అదనపు బాధ్యతలతో పనిభారం భరించలేక పోతున్నారు.ముఖ్యంగా దేవాదాయ శాఖలో వేల కోట్ల విలువైన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి.ఒక్కో అధికారికి10 నుండి 25 దేవాలయాల బాధ్యతలు ఉండడంతో పరిపాలన చాలా ఇబ్బందిగా మారింది.గ్రేడ్ 1,గ్రేడ్2,గ్రేడ్3 కార్యనిర్వహణాధికారుల పోస్టులు రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థికభారం లేకుండా దేవాదాయ శాఖ ఈ.ఏ.ఎఫ్ ద్వారా రాష్ట్ర ఖజానా కు చెల్లించే విధంగా 190 శాంక్షన్ కోసం దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగ జేఏసీ,దేవాదాయ కమీషనర్,ప్రిన్సిపల్ సెక్రటరీ వినతి మేరకు రాష్ట్ర దేవాదాయ మంత్రి కొండా సురేఖ సహకారంతో ఆర్థిక శాఖ అనుమతి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయం నుండి కూడా అనుమతి పొంది ఉన్నది.ఈ వారంలో జరగనున్న మంత్రి మండలి లో ముఖ్యమైన అంశం గా చేర్చి రాష్ట్ర మంత్రి మండలి లో 190 కార్య నిర్వహణ అధికారుల పోస్టుల తీర్మానం చేయించాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బేతి రంగారెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు తక్కర్సు సత్యం ,శ్యాం కుమార్, జైపాల్ రెడ్డి,కొత్తపల్లి వెంకటయ్య, ఓమ్ ప్రకాష్ లు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు

# అత్యధిక మార్కులు సాధించాలి



## – జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు

చెన్నారావుపేట అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య : మంగళవారం చెన్నారావుపేట మండలం లోని కేజీబీవీ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి బి.రంగయ్య నాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు,ఉపాధ్యాయుల హాజరు పలు రికార్డ్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఉపాధ్యాయుల తరగతి బోధనను పరిశీలించారు. పాఠశాల లోని వంట గది ని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం ను పెట్టాలని సూచించారు.పాఠశాల లో వున్న స్టోర్ రూం ను తనిఖీ చేసి తాజా కూరగాయలు , వంటనూనె లను పరిశీలించారు. ఐ ఎఫ్ . ఎల్ ప్యానెల్ ,ఖాన్ అకాడమీ,సైన్స్ ల్యాబ్ ల గురించి ఉపాధ్యాయులకు పలు సూచన లు సలహాలు ఇవ్వడం జరిగింది. అనంతరం వికసిత భారత్ బిల్డ్ థాన్ 2025 నందు పాఠశాల వివరాలను నమోదు చేయాలని తెలిపారు.అలాగే విద్యార్థులతో డి ఈ. ఓ. మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించాలి అని తెలిపారు. జయముఖీ కాలేజ్ యందు ఫిజికల్ సైన్స్ మరియు మ్యాథ్స్ ఉపాధ్యాయుల కు డిజిటల్ లెర్నింగ్ పై జరుగుతున్న ఓరియెంటేషన్ తరగతులను ప్రారంభించారు.ఈ తరగతులను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఉండ్రాతి సుజన్ తేజ , కేజీబీవి స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి ,ఉపాధ్యాయుని లు రాజేశ్వరి,యశోద మరియు సిఆర్పి సంపత్ తదితరులు పాల్గొన్నారు.







# సర్పంచ్ గా ఎస్సీలకు కేటాయించాలి

- అంకుశపూర్ గ్రామస్తులు
- 67 సంవత్సరాలుగా అవకాశం రాలేదు
- 500 ఓట్లు ఎస్సీలవే
- ఎంపీడీవోకు తహసిల్దార్ కు వినతిపత్రం అందజేత



తరిగొప్పుల సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య : 2025 లో జరిగే సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎస్సీ కోటా కింద గ్రామ సర్పంచ్ గా ఎస్సీ మాదిగలకు రిజర్వేషన్ కల్పించాలని



తరిగొప్పుల ఎంపీడీవో దేవేందర్ రెడ్డి కి మరియు తహసిల్దార్ మైపాల్ రెడ్డికి మంగళవారం రోజున వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం అంకుషాపూర్ ఎస్సీలు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఏర్పడి 1957 నుంచి నేటి వరకు ఆరు దశాబ్దాలుగా గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు నిర్వహించినప్పటికీ ఓసి మరియు బిసి ఎస్సీ రిజర్వేషన్ మాత్రమే ఇప్పటివరకు మా వచ్చాయని మా గ్రామంలో సుమారు 1400 పైనా ఓటరు ఉండగా అందులో ఎస్సీ సామాజిక వర్గానికి నేటి వరకు ఒక అవకాశం కూడా రాలేదు అణగారిన ప్రజలమైన మరియు దళితులమైన మాకు రాజ్యాంగపరమైన హక్కు కల్పించినప్పటికీ సర్పంచ్ రిజర్వేషన్లు మా గ్రామంలో 67 సంవత్సరాలుగా నోచుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు సర్పంచి పదవి అంటేనే ఎస్సీలకు అందరు ద్రాక్షగా మిగిలిపోయిందని దళితులంటే ఇంత చిన్నచూపా మా గ్రామంలో 500 మంది ఓటర్లు ఉన్నా కూడా రాకపోవడం ఏంటని వారు మండిపడ్డారు కొన్ని గ్రామాలలో సుమారు 300 మంది ఎస్సీలు ఉన్నా కూడా వారికి ఎస్సీ కేటగిరీ కింద అవకాశాన్ని కల్పించారు మా గ్రామంలో ఈ వింత పరిస్థితి ఏంటని జనరల్ బీసీ ఓసీ ఎస్టీ రావడంతో మాకు అవకాశాలు రావడంలేదని ఇప్పటికైనా మా గ్రామంలో ఎస్సీ ప్రజల పైన దయతులకు వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సీలకు అవకాశం కల్పించాలని వారి కోరారు ఈ కార్యక్రమంలో నాగభూషణం నరేష్ రామకృష్ణ చిరంజీవి బాబు చింటూ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ



కమలాపూర్ అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య : హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కమలాపూర్ లోని జక్కు బాలగౌడ్ ఇటీవల మరణించగా అతని కుటుంబానికి 50 కేజీల బియ్యం,మర్రిపల్లి గ్రామానికి చెందిన కీసర రాములు ముదిరాజ్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమలాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి మాట్లాడుతూ కష్టకాలంలో ఎవరు ఉన్నా ఆదుకునే మంచి మనసు ఉన్న నాయకుడు ప్రణవ్ బాబు అని ఓడితల రాజేశ్వరరావు వారసత్వాన్ని పునికిపుచ్చుకొని రాజకీయాల్లో కి వచ్చిన ప్రణవ్ బాబు పేద ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అనేక విధాలుగా సహాయం చేస్తున్నారని తెలిపారు. ప్రణవ్ బాబు నియోజకవర్గ ప్రజల కష్టాలు తీర్చేందుకే రాజకీయాల్లోకి రావడం జరిగిందని ఏ కష్టాలు వచ్చినా ఏ సమయంలోనైనా తన తలుపు తడితే సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ యూత్ నాయకులు పోడేటి భిక్షపతి, ఆకునూరి సాంబయ్య,మర్రిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రమేష్, చంద్రమౌళి, గూడూరు గ్రామ శాఖ అధ్యక్షుడు రవీందర్, మార్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని కలిసిన అమీనాబాద్ గ్రామస్తులు



చెన్నారావుపేట అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య : నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తల్లి కాంతమ్మ ఇటీవల మరణించగా మంగళవారం హన్మకొండ లో వారి స్వ గృహంలో కాంతమ్మ చిత్ర పటానికి పూలు మాల వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు....కాంతమ్మ తో గ్రామ ప్రజలకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు..కాంతమ్మ మరణం మా గ్రామానికి తీరని లోటు అని వారు అన్నారు..అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని కలిశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిద్ధనరమేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు,మాజీ వార్డు సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా నాయిని రాజేందర్ రెడ్డిని కొనసాగించాలి

కాజీపేట అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో లేనప్పుడు ప్రతిపక్షంలో ఉండి కాంగ్రెస్ పార్టీని సమర్థవంతంగా నడిపించిన నాయకుడు నాయిని రాజేందర్ రెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఉండి అన్ని కులాల, మతాలను, వర్గాలను కార్మిక, కర్షకులను ఏకం చేసి బిఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాటం చేసిన నాయకుడు నాయిని రాజేందర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన తర్వాత వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ ప్రజలను మరియు జిల్లా ప్రజలను అన్ని విధాలుగా సమన్వయం చేస్తూ ముందుకు నడుస్తున్నాడు. జిల్లా అధ్యక్షులుగా పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించాలి అంటే నాయిని రాజేందర్ రెడ్డి మాత్రమే గుర్తిస్తారు. వేరే ఎవరికీ హనుమకొండ జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చినా పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలు నష్టపోతారు. ఈ ఒక్కసారి నాయిని రాజేందర్ రెడ్డి కి అధ్యక్ష పదవిని కట్టబెట్టాలని ఏఐసీసీ ఇన్చార్జి నవ జ్యోతి పట్నాయక్ మరియు తెలంగాణ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కి తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి రాష్ట్ర నాయకత్వానికి కాజీపేట పట్టణ ప్రజల తరపున విజ్ఞప్తి చేస్తున్నాము అని, ఈ ఒక్కసారికి నాయిని రాజేందర్ రెడ్డి ని జిల్లా అధ్యక్షుడిగా కొనసాగించాలి అని, కార్యకర్తల మనోభావాలకు భంగం కలిగించకూడదని మరొకసారి అధిష్టానానికి విజ్ఞప్తి చేస్తున్నాము అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసునూరి మనోహర్ ఉన్నారు.

# సదుపాయాలకు నోచుకోని కాజీపేట పట్టణ ప్రభుత్వ వైద్యశాల




కాజీపేట అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట పట్టణంలో మున్సిపల్ కాంప్లెక్స్ లో పేరుకు మాత్రం ఒక వైద్యశాల ఉన్నది. కానీ, డాక్టర్ గది లేదు, నర్సింగ్ గది లేదు, సరిపడా ఎక్విప్మెంట్స్ లేవు, డ్రెస్సింగ్ రూమ్ లేదు, వైద్యం చేసిన అనంతరం చేతులు కడుక్కోవడానికి కూడా నీటి సదుపాయం లేదు, కనీస అవసరాలకు టాయిలెట్స్ కూడా లేవు, వార్డ్ బాయ్ నియామకం ఖాళీగా ఉన్న నియమించలేదు, కనీసం సరైన బోర్డు కూడా లేదు, ఏ ఒక్క సదుపాయాలు లేకపోయినా దాక్టర్ ఐదు మంది సిబ్బందితో కలిసి ఒక్క గదిలోనే పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. 2017లో మొదలైన ఈ వైద్య సేవలు మొదట్లో పేద ప్రజలు వైద్యం చేయించుకోవడానికి ఎక్కువగా వచ్చేవారు. అప్పుడున్న మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్ 100 పడకల ఆసుపత్రిగా మారుస్తామని పలుమార్లు ప్రకటనలు చేసినప్పటికీ ఎక్కడ వేసిన గొంగలే అక్కడే లాగ ఏ చిన్న పని కూడా మొదలు కాలేదు. అయినప్పటికీ నిత్యం ప్రతిరోజు సుమారు 40 నుండి 50 మంది పేదలు వైద్యం కోసం మరియు ఐదు సంవత్సరాలు లోపు చిన్నపిల్లలను తీసుకొని బాలింతలు ఈ ఆరోగ్య కేంద్రానికి వస్తూనే ఉంటారు. ఇందులో పని చేసే సిబ్బంది అంతటి ఇరుకైన గదిలోనే రోగులను శ్రద్ధతో చికిత్సలు అందించి వారికి ఔషధాలు కూడా అందిస్తుంటారు. ఇప్పటికైనా పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్యశాఖ అధికారులే గాని, జిల్లా అధికారులే కానీ, శ్రద్ధ వహించి వైద్యశాలకు కావలసిన వసతులు కల్పించాలని పేద ప్రజలకు ఇంకా మెరుగైన వైద్యం అందేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి వైద్యశాలకు కావలసిన వసతులను వెంటనే కల్పించాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



నడికుడ అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య : ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నడికూడ మండలం వరి కోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవ్ రమేష్ ఆధ్వర్యంలో వారికోల్ గ్రామలో వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పరకాల నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీ ప్రజలకిచ్చిన ఏ హామీ నెరవేర్చకుండా పది సంవత్సరాలు ప్రజలను మోసం చేసింది చాలక ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై కాంగ్రెస్ బాకీ కార్డు పేరుతో బురుదజల్లే ప్రయత్నం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు పది సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలన– ధోఖా అవినీతిమయం కార్డులు ఇంటింటికి చేరుస్తాం అని అన్నారు,రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రజా పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాల ప్రవేశపెట్టిన తెలిపారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారి వివరాలు.. దొగ్గేల రమేష్ మంద శరత్ బాల్ను కిరణ్ ఈ కార్యక్రమం లో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ, మండల సమన్వయ కమిటీ సభ్యులు పర్నెం మల్లారెడ్డి,నడికూడ మండల యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి దొగ్గెల వినయ్,మండల ఎస్సి సెల్ అధ్యక్షులు శనిగరపు సాంబయ్య, వారికోల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఊర రవీందర్ రెడ్డి, దొగ్గేల అశోక్,ఆరె ఐలయ్య, పోషలా రమేష్, పోషలా రాజేందర్, దొగ్గేలా పరమేష్,దొగ్గేలా దిలీప్,దొగ్గేలా రాజు, రాజయ్య, మలయ్య,కిరణ్ పాల్గొన్నారు...

# గవాయిపై దాడి అనాగరికం

ఇనుగుర్తి, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య): భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పై దాడిని ఖండిస్తూ మంగళవారం పెద్ద బస్టాండ్ సెంటర్లో ఇనుగుర్తి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న(108) ఆధ్వర్యంలో నిరసన



కార్యక్రమాన్ని చేపట్టారు. దాడికి యత్నించిన న్యాయవాదిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ న్యాయవాద చిత్రపటాన్ని చెప్పులతో కొట్టి, నిప్పంటించి ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పప్పుల వెంకన్న (108) మాట్లాడుతూ ప్రధాన న్యాయమూర్తి పై దాడిని రాజ్యాంగంపై దాడిగా వర్ణించారు. రాజ్యాంగాన్ని గౌరవించే ప్రజాస్వామ్యవాదులు, లౌకిక శక్తులు ఈ దాడిని ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాంకాళి సలీం రామ్, గుజ్జునూరి బాబురావు, బేతమల్ల చంద్రయ్య, పప్పుల వెంకన్న, చిన్నాల కట్టయ్య, మామిడి శోభన్, గండు నాగన్న, సూర్య నాయక్, నాగెల్లి సుధీర్, జాటోత్ రాంజీ, దేవులపల్లి వెంకన్న, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో చదవాలి





కమలాపూర్ అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య : విద్యార్థులు పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడి లకు గురికాకుండా ఉండాలని సైకియాట్రిస్ట్ డాక్టర్ కూచనపల్లి ప్రహసిత్ అన్నారు. మంగళవారం కమలాపూర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా సబ్జెక్టుల వారిగా పరీక్షలకు ప్రిపేర్ కావాలని, ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దాని సాధన కోసం శ్రమించాలని అన్నారు. విద్యార్థులు ఎవరైనా మానసిక ఆరోగ్య సమస్య చెప్పుకోవడానికి వెనకాడకూడదని సూచించారు. పరీక్షల సమయంలో నిద్రలేమి, చదువు పట్ల టెన్షన్, ఆహారపు విధానాలలో మార్పులు వంటి వాటి వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని దానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పరీక్షలలో ఫెయిల్ అవుతామేమోనని భయాన్ని విద్యార్థులు వీడాలన్నారు. విద్యార్థులకు భయం అని పిస్తే వెంటనే 14416 టెలి మానస్ కి ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. పల్లె దవాఖాన వైద్యులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల ఏకాగ్రతతో ముందుకు వెళ్లాలని బీడీ, సిగరెట్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. పాఠశాల కు 100 గజాల దూరం వరకు పొగాకు సంబంధించిన ఉత్పత్తులు అమ్మకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం జె పి గర్ల్స్ పాఠశాల ప్రిన్సిపల్ సౌజన్య, కేరళ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేందర్, హెచ్ఈఓ రవీందర్, సోషల్ వర్కర్ నరేష్ పాల్గొన్నారు.

## పాఠశాలల పర్యవేక్షణ బృందాల ఏర్పాటు విరమించుకోవాలి

### – డిటిఎఫ్ జనగామ జిల్లా శాఖ



పాలకుర్తి అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) : పాఠశాలల పర్యవేక్షణ కొరకు జిల్లా స్థాయిలో ఉపాధ్యాయులతో పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసే చర్యలను విరమించుకోవాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు ఎం డి షరీఫ్, ప్రధాన కార్యదర్శి ఇప్ప రాంరెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సర్వీస్ నిబంధనలను రూపొందించి ఎంఈఓ, డిప్యూటీ ఈఓ, జిల్లా విద్యాశాఖ అధికారి పోస్టులను భర్తీ చేసి పటిష్టమైన పర్యవేక్షక విధానాన్ని అమలు చేయకుండా ఉపాధ్యాయులతో పర్యవేక్షక బృందాలను ఏర్పాటు చేయడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత స్థాయిల్లో మొత్తం 299 పర్యవేక్షణ బృందాల ఏర్పాటుకు సూచనలు చేస్తూ పాఠశాల విద్యా సంచాలకులు ఆర్ సి నం 70/జనరల్/2025 తేది 10.10.2025 ఉత్తర్వులను విడుదలచేశారన్నారు. దీనితో 1473 మంది ఉపాధ్యాయులు సంవత్సర కాలంపాటు విద్యా బోధనకు దూరమవ్వడం వలన విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. ఇప్పటికే వివిధ రకాల శిక్షణలు, కార్యక్రమాలు, రిపోర్టుల కారణంగా పాఠశాలల్లో విద్యా బోధన సాఫీగా జరిగే పరిస్థితి లేకపోవడమే కాకుండా వందలాది మంది ఉపాధ్యాయులు జిల్లా విద్యా కార్యాలయాల్లో, ఎం ఆర్ సి లలో, సమగ్ర శిక్ష అభియాన్ లో వివిధ స్థాయి అధికారులుగా డిప్యుటేషన్లో పనిచేస్తూ విద్యాబోధనకు దూరమయ్యారని, ప్రస్తుత చర్యతో పాఠశాల విద్యా వ్యవస్థ మరింతగా కుంటుబడే ప్రమాద ముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులతో పాఠశాలల పర్యవేక్షణ బృందాల ఏర్పాటు చర్యలను ప్రభుత్వం విరమించుకుని, ఉపాధ్యాయులను తరగతి గదిలో విద్యాబోధనలో నిమగ్నమయ్యేలా చూడాలని కోరినారు.

# ఉప్పల్ గ్రామానికి ఆయనే దేవుడు

- ఆ గ్రామంలో ఎవరు మరణించిన ఆ కుటుంబానికి అండగా నిలిచి తక్షణ ఆర్థిక సాయం
- ఇటీవల మృతిచెందిన అంజి పిల్లలపై 2 లక్షల ఫిక్స్ డిపాజిట్ చేసిన మానవత్వం చాటుకున్న నాయినేని
- ఆ గ్రామ ప్రజల పాలిట దేవుడిలా మారిన నాయినేని
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు



కమలాపూర్ అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య : లీడర్ అంటేనే స్వార్థపరుడు అనే మాట ప్రజలలో బలంగా నాటుకుని ఉంది. ఎన్నికలప్పుడు ఓటు వేయించుకుని ఆ తరువాత పిలిస్తే కూడా పలకుండా వెళ్ళే నాయకులు ఉండే ఈ రోజుల్లో నేను అలా కాదంటూ ఆ గ్రామ ప్రజలలో కొత్త ఆలోచనను తీసుకువచ్చిన వ్యక్తి నాయినేని తిరుపతి రావు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన నాయినేని తిరుపతిరావు ఆ గ్రామంలో ఎవరు మరణించిన విషయం తెలుసుకుని ఇంటికి వచ్చి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయాన్ని అందించి భరోసా కల్పిస్తారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుడు అయినా పార్టీలకు అతీతంగా ఆర్థిక సహకారాన్ని అందిస్తూ ఉప్పల్ గ్రామ ప్రజల మన్ననలు పొందారు నాయినేని. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఉప్పల్ గ్రామానికి చెందిన గుడెల్లి అంజి కుటుంబాన్ని మంగళవారం వారి ఇంటికి వచ్చి పరామర్శించి తక్షణ సాయం కింద 10,000 అందజేశారు. అంజికి ఇద్దరు ఆడ పిల్లలు కావడంతో తన సొంతంగా 2 లక్షల రూపాయలను పిల్లలపై ఫిక్స్ డిపాజిట్ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. నాయినేని అండగా నిలవాడన్ని చూసి ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ బోరున విలపించారు. దీంతో ఆ గ్రామ ప్రజల పాలిట దేవుడిగా మారారు నాయినేని తిరుపతి రావు. ఎవరు ఏ ఆపదలో ఉన్న విషయం తెలిసిన వెంటనే ఆదుకుంటారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాయకుడు అంటే ఇలా ఉండాలి అంటున్నారు. ఎటువంటి స్వార్థం లేని రాజకీయ నాయకుడు నాయినేని అని కొనియాడుతున్నారు. ఈ సందర్భంగా నాయినేని తిరుపతి రావు చరవాణి ద్వారా సంప్రదించగా నేను ఎప్పుడు గ్రామ అభ్యున్నతి కోసం తపిస్తుంటాను అని గ్రామంలో డబ్బు ద్వారా ఎవరైనా చదువు కు దూరం అవుతున్నారని తెలిస్తే సహించనని వారి చదువు కోసం భరోసా కల్పించడం బాధ్యతగా భావిస్తానని తెలిపారు. ఎనకట ఒక సామెత ఉండేదని ఇంట్ల గెలిచి రచ్చ గెలవాలని ఇప్పుడు నేను అదే చేస్తున్నానని గ్రామంలో పేదరికాన్ని నిర్మూలించడం కోసం పేదరికంలో ఉండి తల్లి లేదా తండ్రి లేని విద్యార్థుల చదువు కోసం అండగా నిలుస్తానని అన్నారు. గతంలో తాను సూర్య పత్రికలో పని చేసినవాడేనని తన గురుంచి సూర్య పత్రిక కథనం రాయడం కోసం తనను సంప్రదించడం సంతోషంగా ఉందని సూర్య కి తెలిపారు.

# గవాయి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

## - ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్

చెన్నారావుపేట అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య : భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) బి.ఆర్. గవాయి పై జరిగిన దాడిని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ (ఇహారా) నర్సంపేట డివిజన్ తీవ్రంగా ఖండించింది. దాడికి పాల్పడిన సీనియర్ కౌన్సిల్ లాయర్ రాకేష్ కిషోర్ సనాతన సన్యాసిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఉమెన్ రైట్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు గంగిడి కవిత అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ లీగల్ అసోసియేషన్ ప్రతినిధులు, నర్సంపేట డివిజన్ గౌరవాధ్యక్షులు బర్ల దేవదాస్, నర్సంపేట డివిజన్ ఇంచార్జ్ నర్మెట యాదగిరి, నర్సంపేట డివిజన్ కన్వీనర్ సాధు నర్సింగరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీజేఐ .బి ఆర్. గవాయి పై లాయర్ రాకేష్ కిషోర్ బూటు విసిరి దాడి చేయడాన్ని పూర్తిగా ఖండించారు. ఈ దాడి జరిగి వారం రోజులు గడిచినా, నిందితుడిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని, ఇది సనాతన ధర్మానికి సూచిక అని వారు అభివర్ణించారు. సీజేఐపై దాడి అంటే, సాక్షాత్తూ సుప్రీంకోర్టు సింహాసనంపై, పార్లమెంటరీ వ్యవస్థపై, భారత రాజ్యాంగంపై దాడి జరగడమేనని వారు స్పష్టం చేశారు. ఐహెచ్ఆర్ఏ ప్రతినిధులు కేంద్ర ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను ఈ క్రింది డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరారు: దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్‌ను తక్షణమే బార్ అసోసియేషన్ నుండి తొలగించి, అతని లైసెన్స్‌ను రద్దు చేయాలి. నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక ఎస్సీ ఎస్ టి అట్రాసిటీ చట్టాన్ని ఉపయోగించి క్రిమినల్ కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేసి, శిక్షించాలన్నారు. ఢిల్లీ పోలీసు యంత్రాంగం ఈ విషయంపై మౌనం వీడి, తక్షణమే దీన్ని సుమోటోగా స్వీకరించి, కేసు నమోదు చేసి, నిందితుడిని శిక్షించాలి. ఈ డిమాండ్లను వెంటనే నెరవేర్చని పక్షంలో, నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా అనేక రకాల ఉద్యమాలు నిర్వహించాల్సి ఉంటుందని ఐహెచ్ఆర్ఏ హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ లీగల్ అసోసియేషన్ సభ్యులు, చెన్నారావుపేట గ్రామ అధ్యక్షుడు తీగల అశోక్, ఎంఆర్పీఎస్ డివిజన్ అధ్యక్షులు శ్రీ ఆకులపల్లి ఉప్పలయ్య, ఐహెచ్ఆర్సి కమిటీ సభ్యులు కన్నం ప్రభాకర్, జంగిలి సమ్మయ్య, జంగిలి రాజేష్, సింగిరెడ్డి అనిల్ పాల్గొన్నారు.



# నేటి నుండి గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

ఇనుగుర్తి, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఇనుగుర్తి మండలంలోని వివిధ గ్రామాలతో పాటు కోరుకొండ పల్లి మరియు మహమూద్ పట్నం గ్రామాలలో 15-10-2025 నుండి 14-11-2025 వరకు గాలికుంటు సోకిన పశువులకు ఉచితంగా టీకాలను ఇవ్వడం జరుగుతుందని ఇనుగుర్తి పశు వైద్య అధికారి రవీందర్ ఓ ప్రకటనలో అన్నారు. పశు వైద్య సిబ్బంది వివిధ గ్రామాలకు వచ్చినప్పుడు రైతులందరూ పశువులకు,3 నెలల వయసు దాటిన దూడలకు, లేగలకు మరియు గేదెలకు, ఆవులకు, ఎద్దులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకొని గాలి కుంటు వ్యాధి పశువులకు సోకకుండా కాపాడుకోవాలని అన్నారు.

# నేటి నుండి పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

గార్ల అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) : మండలం లోని రైతులకు చెందిన పశువులకు (ఆవులు గేదలకు )నేటి నుండి నవంబర్ 14 వరకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయబడునని కావున పాడిరైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని గార్ల పశువైద్యాధికారి డా.వి.సురేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.నేడు బుద్ధారం 17న రాంపురం 19న ముల్కనూర్ 25న మద్దివంచ 28న శేరిపురం 30న చంద్రగిరి 31న గోపాలపురం నవంబర్ 3న పోచారం 6న పుల్లూరు11న గార్ల రెవిన్యూ గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు.

# గుండె, మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్స్ తో సంభవించే మరణాలను సీపీఆర్ కాపాడుతుంది

## - మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ







దేవరుప్పుల అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): ఆకస్మిక గుండెపోట్లతో సంభవిస్తున్న మరణాలను తగ్గించేందుకు సీపీఆర్ (హృదయ శ్వాసకోశ పునర్జీవనచర్య)పై శిక్షణ ఇస్తున్నామని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ అన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతఅధికారుల ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల అధికారులకు సిబ్బందికి ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరంలో, అలాగే మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు అధ్యాపక బృందం సిబ్బందికి సీపీఆర్ ను ఎలా చేయాలి అనేదానిపై ప్రయోగాత్మకంగా అవగాహన కార్యక్రమాలు వేరువేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవితేజ మాట్లాడుతూ హార్ట్ అరెస్టయిన సందర్భాల్లో సీపీఆర్ ద్వారా గుండెకు రక్తప్రసరణ, నోటిద్వారా ఆక్సిజన్ అందించడంతో బాధితులను రక్షించే అవకాశం ఉంటుందన్నారు. ఎవరైనా హార్ట్ ఎటాక్ గురైతే అత్యవసర పరిస్థితిలో సీపీఆర్ ఎలా చేయాలనే ఆందోళన ఉంటుందని, ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ఉండేందుకే ఈ సీపీఆర్ శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆడెపు అండాలు ఎంపీడీవో తాటి సురేష్ కుమార్ డాక్టర్ మనోజ్ డాక్టర్ వరలక్ష్మి డాక్టర్ శిరీష ఏఎన్ఎం వసంత ఎస్ఓ సుకన్య వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు శైలజ పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో కుక్కలు బాబోయ్ కుక్కలు

- కొడకండ్ల బస్టాండ్ రోడ్డుపై మౌనరాజ్యం
- ఉదయం పూట రహదారిపై కుక్కల ఊపిరి స్థలం
- భయం భయంగా గడుపుతున్న హాస్టల్ విద్యార్థులు




కొడకండ్ల,అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) : పగలు మనుషులది,రాత్రి నిశ్శబ్దం వీధి కుక్కలది.. ఈ మాట కొడకండ్ల బస్టాండ్ చౌరస్తాలో ఉదయం 6:00 కు తీసిన దృశ్యం సరిగ్గా సరిపోతుంది. వాహనాలు ఆగి ప్రజలు నిద్రలోకి పోవగానే రోడ్డుకు అడ్డంగా మార్గమధ్యలో హాయిగా పడుకొని విశ్రమిస్తున్న శునకాల గుంపు ఇప్పుడు మానవ కళ్ళకు కడుతోంది ఈ దృశ్యం వెనక దాగివున్న హృదయ విధారక వాస్తవం స్థానికులను కలచివేస్తుంది. ఆశ్రయం లేని ఆత్మలకు రోడ్డుపడక! కొడకండ్ల బస్టాండ్ చౌరస్తాలో సుమారు 12 కు పైగా శునకాలు గుంపుగా ఒకే దగ్గర ప్రశాంతంగా పడుకొని ఉండటం చూసి వాహనదారులు అటుగా వెళుతున్న ప్రజలు ఆగి మరి చూస్తున్నారు. ఈ దృశ్యం కేవలం ఆశ్చర్యానికి మాత్రమే కాదు కారణాలను కూడా రేకెత్తిస్తుంది ఆశ్రయం దొరకని ఆత్మలకు రాత్రి నిశ్శబ్దంలో వెచ్చదనం కోసం బ్రతికే రోడ్డు మధ్య తల్లి ఓడి ట్రాఫిక్ లేని ఆ క్షణమే స్వర్గం. పగలు రాళ్లతో కర్రలతో తరిమేసే ఈ మాయాలోకం నిద్రలోకి వెళ్ళగానే ఈ సహాయ జీవులు తమ హక్కుగా ఆ రోడ్డును లైన్ చేసుకుంటున్నాయి. వారికి నిద్రపోవడానికి కాస్త సేద తీరడానికి ఏకైక సురక్షిత స్థలం ఇదే. నిజంగా వీధి కుక్కల సంఖ్య విపరీతంగా పెరగడం గ్రామంలోని చెత్త నిర్వహణలోపించడం ఆహారం కోసం కుక్కలు ప్రధాన ప్రాంతాలకు చేరుకోవడం ఈ పరిస్థితికి దారితీస్తోంది, ఘర్షణలు నిద్ర కరువు చేస్తున్నాయి? ఉదయం పూట ఎస్టి హాస్టల్ పిల్లలు పాఠశాలకు వెళ్లాలంటే భయపడుతున్నారు. ఇది కేవలం కుక్కల సమస్య కాదు మానవత్వ సమస్య వీధి కుక్కలకు ఆశయం కల్పించాలని సంతాన నియంత్రణకు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ఆపోతున్నారు.




# స్లాట్ బుక్ చేసుకుంటేనే పత్తి అమ్మకం


- ప్రత్యేక యాప్ ను రూపొందించిన సీసీఐ
- స్లాట్ బుకింగ్ తో పత్తి రైతుకు తిప్పలు తప్పవా
- చదువురాని రైతుల పరిస్థితి ఏంటని సందేహాలు
- కొనుగోలు ప్రారంభం కాకముందే రైతులకు అవగాహన కల్పించాలి






దంతాలపల్లి,అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): రైతులు కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకుంటేనే పత్తిని అమ్ముకునే విధంగా ప్రత్యేక యాప్ ను సీసీఐ రూపొందించింది. రైతులు ఏ మిల్లులో అమ్ముకుంటారో తెలుపుతూ స్లాట్ బుక్ చేసుకుంటే తేదీ,సమయాన్ని అధికారులు యాప్ ద్వారా సమాచారం అందిస్తారు.పత్తిని అమ్ముకోవాలంటే స్లాట్ బుకింగ్ తప్పనిసరి చేయడంతో పత్తి రైతుకు కొత్త ఇబ్బందులు ఎదురవుతాయని,ముఖ్యంగా స్మార్ట్ ఫోన్లు లేని,చదువు రాని రైతులకు ఈ యాప్ వాడటం కష్టంగా మారుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కొనుగోలు కేంద్రాల్లో రద్దీని నివారించడానికి,అక్రమాలను అరికట్టాలనే ఉద్దేశంతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఈ విధానాన్ని అమలు చేస్తుంది.అయితే దీని వల్ల స్లాట్ బుక్ చేసుకునే పక్రియలో రైతులు ఇబ్బందులు పడతారని,స్లాట్ బుక్ చేసుకోవాలనే విషయం చాలా మంది రైతులకు తెలియదు.కొన్ని చోట్ల ఈ విధానం అమలులోకి వచ్చి చాలా రోజులు గడుస్తుందని,మండలంలో రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నదని,రైతు బజార్లు,వ్యవసాయ క్షేత్రాల్లో అవగాహన సదస్సులను నిర్వహించాలని,అకాల వర్షాలకు బారీగా పత్తి పంటలు దెబ్బతిన్నాయని పండిన కొద్ది పాటి పత్తిని అమ్ముకోవడానికి రైతులకు ఇబ్బందులు లేకుండా గందరగోళానికి గురి చేయకుండా చూడాలని కోరుతున్నారు.స్లాట్ బుకింగ్ చేసుకోలేని రైతుల కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఉదాహరణకు వారి పంటను విక్రయించడానికి ఒక ప్రత్యేకమైన విభాగాన్ని కేటాయించాలని మండల రైతులు కోరుతున్నారు.





# పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడిగా ఊసకోయిల ప్రకాష్



భీమదేవరపల్లి, అక్టోబర్ 14(మేజర్ న్యూస్ సూర్య): అఖిల భారతీయ పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా కమిటీ సమావేశాన్ని భీమదేవరపల్లి మండలంలో ముల్కనూర్ లో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల పద్మశాలి సంఘం ఎన్నికలు నిర్వహించగా, నూతన అధ్యక్షుడిగా ఊసకోయిన ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా గాడిపల్లి హరీష్, ఉపాధ్యక్షుడిగా కిరణ్, సహాయక కార్యదర్శిగా ప్రభాకర్, యూత్ అధ్యక్షుడిగా ఉడుత శ్రీనాథ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ మాట్లాడుతూ సంఘ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. తమపై నమ్మకంతో అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

# అంజి కుటుంబానికి అండగా ఈటల



కమలాపూర్ అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉప్పల్ గ్రామానికి చెందిన గుడెల్లి అంజి కుటుంబానికి మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ 5000 ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. ఫోన్ లో అంజి కుటుంబ సభ్యులతో మాట్లాడి అధైర్య పడొద్దని ఎలాంటి కష్టం వచ్చిన తనను సంప్రదించాలని ఎంపీ ఈటల భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బండి కళాధర్, పబ్బు సతీష్,దేశరాజుపల్లి మాజీ సర్పంచ్ సంపత్,పుల్ల అద్భుత రావు,పిల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుని జన్మదిన వేడుకలు



కొత్తగూడ, అక్టోబర్ 14(మేజర్ న్యూస్ (సూర్య) కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గద్ద అశోక్ యాదవ్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చొప్పరి కుమార్, బానోత్ దేవేందర్ ల ఆధ్వర్యంలో మండలకేంద్రంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సరైన సమయంలో సరైన నాయకుడు వజ్జ సారయ్య దొరకడం మన అదృష్టం, దృఢ సంకల్పంతో మండలాన్ని ముందుకు నడిపిస్తున్న నాయకులని, అయన ఎల్లప్పుడూ పేదల అభ్యున్నతి కోసం నిరంతరం కృషవలుడు, ఆరోగ్యం, అపరిమిత శక్తితో మరింత సేవ చేయాలని కోరుకొంటున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బోనగిరి యాకయ్య, గుంటుక వెంకన్న, నూనవత్ వీరన్న, గుంటుక శ్రీను, భద్రయ్య,బొజ్జ నవీన్,వీరబోయిన అశోక్, రంగా, శ్రీను, రవీందర్ నాయక్, రాజేందర్, కిరణ్, పెండ్లి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు లోబడి స్టాళ్లు ఏర్పాటు చేయాలి

**- సంబంధిత శాఖల అనుమతి తప్పనిసరి**
**- దీపావళి స్టాల్స్ ఏర్పాటుపై ఆర్డిఓ గణేష్ అధికారులతో సమీక్ష**




మరిపెడ,అక్టోబర్ 14,మేజర్ న్యూస్(సూర్య): దీపావళి పండుగను పురస్కరించుకొని టపాసుల స్టాళ్లు ఏర్పాటు చేసే వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను లోబడి వ్యాపారాలు నిర్వహించుకోవాలని తొర్రూర్ ఆర్డీవో గణేష్ బాబు సూచించారు.మంగళవారం ఆయన మరిపెడ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కృష్ణవేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దీపావళి సమీక్షలో హాజరై మాట్లాడారు.పట్టణానికి దూరంగా స్టాల్స్ ఏర్పాటు చేసుకోవాలని,వ్యాపారులు ముందుగానే జిల్లా కేంద్రంలో సంబంధిత శాఖల ద్వారా అనుమతి పొందాలన్నారు. స్టాళ్లు యు ఆకారంలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అగ్నిమాపక శాఖ అధికారులు స్టాల్స్ సమీపంలో ఫైర్ ఇంజన్ ను అందుబాటులో ఉంచాలన్నారు.స్టాల్స్ నిర్వాహకులు ఇసుక బస్తాలు,వాటర్ డ్రమ్ములు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని,విద్యుత్ శాఖ అధికారుల నుంచి కూడా అనుమతులు పొందాలన్నారు.మున్సిపల్ శాఖ అధికారులు స్టాల్స్ పర్యవేక్షణ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ విజయానంద్, మరిపెడ ఎస్ హెచ్ ఓ బోలగాని సతీష్,అగ్నిమాపక అధికారి రెడ్డి,ఆర్ఐ శరత్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

**- ఎమ్మెల్యే మురళీ నాయక్**
**- ఐసిడిఎస్ పోషణ మాసం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే**




కేసముద్రం, అక్టోబర్ 14: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. మంగళవారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని రైతు వేదిక నందు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయించిన మేరకు పోషణ మాసం కార్యక్రమం ఉమ్మడి కేసముద్రం మండలంలోని నాలుగు క్లస్టర్ల ను కలిపి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. గర్భిణీ స్త్రీ పేరు నమోదు చేసిన నాటినుండి పోషణ గురించి వివరిస్తూ ఏ సమయానికి ఏ టీకాలు తీసుకోవాలో గర్భిణీ స్త్రీలలో రక్తహీనత సమస్య రాకుండా గర్భిణీ స్త్రీలు నార్మల్ డెలివరీ అయ్యేటట్లుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని, పిల్లలు జన్మించిన తర్వాత వారికి పోలియో ,ఇతర టీకాలు సరియైన సమయానికి ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలియో రహిత ఆరోగ్య తెలంగాణ ఏర్పాటు అయ్యే దిశగా పనిచేయాలని, బాల్య వివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా చైల్డ్ లేబర్ యాక్ట్ ప్రకారంగా చిన్న పిల్లలను పనిలో ఉండకుండా బడిలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు వారిని విక్రయించకుండా, అబార్షన్లు చేసుకోకుండా చూడాలని, ఆడపిల్లలను సంరక్షించే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు అందిస్తున్న గుడ్లు, పాలు, పప్పు దినుసులు, బాలామృతం వారికి అందే విధంగా చూడాలని కోరారు . ఈ కార్యక్రమంలో సిడిపిఓ శిరీష, కేసముద్రం మండల తహసీల్దార్ జి. వివేక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నంబి కిశోర్, మండల వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, జిల్లా ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి,బండారు వెంకన్న, గుగులోత్ దస్రు నాయక్, బండారు దయాకర్, అంగన్వాడి సూపర్వైజర్లు దుర్గ, ప్రేమ జ్యోతి, పద్మావతి, విజయ, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# ఆకుకూరలు, పండ్లలో అనేక పోషక విలువలు

**- సూపర్వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం**





దేవరుప్పుల అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని ధరావత్ తండా అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని మంగళవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ స్థానికంగా లభించే తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తీసుకోవాలని వాటిలో అనేక పోషక విలువలు ఉంటాయని అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలలో రక్తహీనత రాకుండా బలమైన పోషకాహారాన్ని తీసుకొని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మహిళలకు పోషకాహారంపై అవగాహన కలిగి ఉండాలని వెల్లడించారు. కిషోర్ బాలికలు ఇంట్లో తయారుచేసిన పల్లి లడ్డు నువ్వుల లడ్డు అటుకులు బెల్లం తీసుకోవడం వల్ల ఐరన్ క్యాల్షియం అందుతుందని దీనివల్ల రక్తహీనత రాకుండా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్ వాష్ గూర్చి అవగాహన కలిగించారు. ర్యాలీ ప్రతిజ్ఞ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ లోని అందరూ అంగన్వాడి టీచర్లు ఆయాలు కిశోర బాలికలు గర్భిణీలు తల్లులు పాల్గొన్నారు.

# రోగుల పట్ల సేవాధోరణితో ఉండాలి

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి రవి రాథోడ్**



కురవి అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): వైద్య సిబ్బంది రోగుల పట్ల సేవాధోరణి తో ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి రవి రాథోడ్ అన్నారు.మంగళవారం రవి రాథోడ్ బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం రోగులకు అందిస్తున్న సేవలను సమగ్రంగా పరిశీలించారు. ఆయన ముందుగా అవుట్ పేషెంట్ (ఓపి)విభాగాన్ని సందర్శించి, రోగులకు అందిస్తున్న వైద్య సేవల విధానాన్ని గమనించారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సవివరంగా ఆరా తీసి, తక్షణ పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు .రికార్డు నిర్వహణ, ఔషధాల సరఫరా, శుభ్రత మరియు వ్యాధి నివారణ చర్యల అమలు వంటి అంశాలపై సమీక్ష జరిపారు.ప్రజలకు సమయానికి, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో పరిశుభ్రత, రికార్డు నిర్వహణ, ల్యాబ్ సేవలు, మాతా-శిశు ఆరోగ్య సేవలు, వ్యాక్సినేషన్ కార్యక్రమాలు, ప్రజారోగ్య కార్యక్రమాల పురోగతిపై ఆయన ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని,అన్ని జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం ) కార్యక్రమాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సమగ్రంగా అమలు చేయాలని ఆదేశించారు.ప్రతి కార్యక్రమం లక్ష్యాలు పూర్తిగా నెరవేర్చబడేలా కృషి చేయాలని ఆయన ఆదేశించారు.కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, అనిల్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు అలవాట్లకు లోను కావద్దు

## - షీటీం ఎస్ఐ సునంద
## - ఏహెచ్టీయూ అవగాహన కార్యక్రమం




కేసముద్రం,అక్టోబర్ 14: యువత చెడు అలవాట్లకు లోను కావద్దని షీటీం ఎస్ఐ సునంద సూచించారు. మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మంగళవారం కేసముద్రం ప్రభుత్వ జూనియర్ పాలిటెక్నిక్ కాలేజ్, జెడ్పీహెచ్ఎస్ హై స్కూల్ , మహబూబా బాద్ షీ టీం భరోసా, ఏహెచ్టీయూ అవగాహన కార్యక్రమం మహబూబా బాద్ రూరల్ సబ్ డివిజన్ కేసముద్రం పిఎస్ పరిధిలో షీ టీం, భరోసా, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో షీటీం ఎస్సై సునంద సంయుక్తంగా విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడు తూ..యువత చెడు అలవాట్లకు లోను కాకుండా తమ దృష్టిని భవిష్యత్తుపై పెట్టాలని, అపరిచితుల ఫోన్ కాల్స్‌కి వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదన్నారు. వేధింపులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలన్నారు. మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరమని, విద్యార్థినిల భద్రతే షీ టీం లక్ష్యం అని తెలిపారు.అలాగే మహిళలు ఎక్కువగా తెలిసిన వ్యక్తుల నుండే వేధింపులకు గురవు తున్నారని, అలాంటి సందర్భాల్లో ఎలాంటి భయం లేకుండా షీ టీంను సంప్రదించాలని, ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచబడ తాయని తెలిపారు.ఫిర్యాదుల కోసం సంప్రదించాల్సిన నంబర్లు అత్యవసర నంబర్: 100, షీ టీం వాట్సాప్ నెంబర్ : 8712656935 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ: 1930, అలాగే విద్యార్థినిలు టీ సేఫ్ యాప్ ఉపయో గించడం ద్వారా ప్రయాణాన్ని సురక్షితంగా చేసుకోవచ్చని, సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడ కూడదని సూచించారు. ఒకవేళ సైబర్ నేరాల బారిన పడిన అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన, పోక్సో చట్టం,మహిళా,బాలల రక్షణ చట్టాలు గురించి మైనర్ డ్రైవింగ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కేసముద్రం ప్రిన్సిపల్ మల్లికార్జున ,హై స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం శ్రీనివాస్, అధ్యాపకులు ఉపాధ్యాయులు, షీ టీం, సిబ్బంది ఏఎస్ఐ సుధాకర్, హెచ్సీ సుధాకర్,అరుణ, పార్వతి భరోసా రేణుకా, రేణుక మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం సిబ్బంది సుప్రజ పాల్గొన్నారు.

# డీసీసీ ప్రెసిడెంట్ రేసులో టిపిసిసి ఓబీసీ వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న యాదవ్



కేసముద్రం, అక్టోబర్ 14: కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ప్రెసిడెంట్ రేసులో కేసముద్రం మున్సి పాలిటీకి చెందిన టీపీసీసీ ఓబీసీ వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న యాదవ్ ఉన్నారు .ఈ మేరకు మంగళవారం మహబూ బాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకులు పట్నాయక్ కు ఓబీసీ వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న యాదవ్ దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాసి ఆవేజ్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళీ నాయక్ , షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి , అన్ని మండలాల అధ్యక్షులు,అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

# కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతున్న వ్యక్తులు జైలుకు తరలింపు

కేసముద్రం, అక్టోబర్ 14: 2018 సంవత్సరమునకు సంబంధించిన కేసులో తప్పించుకొని తిరుగుతున్న ధర్మారం తండా గ్రామపంచాయతీ పరిధిలోని వెంక్య తండాకు చెందిన రైల్వే ఉద్యోగి బానోత్ సురేష్ కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతు న్నందున అతనిని, అదేవిధంగా 2021 సంవత్సరమునకు సంబంధించిన కేసులో కేసముద్రం స్టేషన్ , గిర్ని తండాకు చెందిన అంగోత్ భద్రు సైతం%అ%కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగు తున్నాడని,ఈ నేపథ్యంలో వారిపై మహబూబాబాద్ కోర్టు న్యాయమూర్తి నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేయగా, కేసముద్రం పోలీసులు మంగళవారం వారిని పట్టుకొని మహబూ బాబాద్ కోర్టు లో హాజరు పరిచి, మేజిస్ట్రేట్ ఉత్తర్వుల మేరకు రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ క్రాంతి కిరణ్ తెలిపారు.

# సంక్షోభంలో వ్యవసాయ రంగం

- అయితే అకాల వర్షం లేకపోతే మండుటెండలు
- ఒకవైపు యూరియా కొరత మరోవైపు రైతాంగానికి నష్టాలు
- తేమ ఉందని పత్తి తడిసిందని రైతులను వ్యాపారస్తులు దోపిడి



నడి కూడ అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య : నడికుడ మండలం తో పాటు పరకాల ప్రాంతంలో గత కొద్ది రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాలు రైతులను రైతులను తీవ్ర నష్టాలకు చవిచూడడంతో సంక్షోభంలో వ్యవసాయ రంగం పడింది. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ రైతులను తీవ్ర స్థాయిలో నష్టాలకు గురిచేసింది. కురుస్తున్న వర్షాలు విపరీతంగా పడడం మూలంగా రైతాంగం తీవ్రస్థాయిలో నష్టాలను చదివి చూస్తుంది. పత్తి పంటలను కాపాడుకునేందుకు రైతులు యూరియా కోసం ప్రారంభం నుండే కష్టాలను చవిచూశారు. బ్లాక్ లో కొనుగోలు చేసి లైన్లో నిలబడి తీసుకొని వచ్చి యూరియా పత్తికి కాంప్లెక్స్ తో కలిపి వేయడం. పత్తి వేల సంఖ్యలో ఖర్చు చేసి పురుగు మందులను స్ప్రే చేసి పంటలను కాపాడుకున్నారు. ఎకరా పత్తి సాగు చేసేందుకు 20 నుండి 30 వేల వరకు రైతాంగం ఖర్చు చేయగా కొందరు రైతుల పత్తి పత్తి చేలలో ఖాతా పూత ఆశించిన స్థాయిలో వచ్చింది. వచ్చిన పూతలను కాపాడుకునేందుకు రైతులు వ్యాపారస్తులు చెప్పిన పురుగుమందులను పిచికారి చేసి కొంతమేర పంటలను కాపాడుకోగలిగారు గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల మూలంగా పత్తి తేమ అధికంగా ఉంటుందని వ్యాపారస్తులు సిండికేట్ గా మారి క్వింటాల్ పత్తికి నాలుగు నుండి ఐదు వేలు మాత్రమే చెల్లిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రకృతి కరుణించక ఒకవైపు తీవ్రంగా నష్టపోయిన పత్తి రైతులకు పండిన కొద్దిపాటి పంటకు మద్దతు ధర లభించకపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తుంది.





# పోచమ్మ ఆలయ నిర్మాణానికి పింగళి సాయం



కమలాపూర్ అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండలంలోని జుజునూరుపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు ముందడుగు వేశారు. ఆలయ నిర్మాణానికి విరాళాల సేకరణ మొదలు పెట్టారు. ఇందులో భాగంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పింగళి ప్రదీప్ రెడ్డి ఆలయ నిర్మాణానికి 10,000 రూపాయలు సహాయం గ్రామస్తులకు అందించారు. కొద్ది రోజుల క్రితమే తన సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మత్తులు చేశారు. స్వచ్ఛంద కార్యక్రమాలలో ప్రదీప్ రెడ్డి ఎప్పుడు ముందుంటారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.